REGD. NO. A. 40 విడిప్రతి 0-2-0 5-8-55 శుక్రవారం

# జమీన్‌రైతు

సంపుటి 27 ❋ మేనేజింగుఎడిటర్ : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ❋ సంచిక 31

# గగనకుసుమంగా పరిణమించిన విశాలాంధ్ర!

## 2 తెలుగురాష్ట్రాలను ఫజుల్ ఆలీకమిషన్ సూచించనున్నదట!

ఈవారం ఆంధ్రశాసనసభలో శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు, రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘం రెండు తెలుగురాష్ట్రాలను సూచించినవిషయం ఆంధ్ర ప్రభుత్వానికి తెలుసా? అనిప్రశ్నించినప్పుడు, అప్రసక్తితమకు తెలియదని ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు స్పష్టపరచడం జరిగింది.

ఇటీవల రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘంవారి సిఫార్సులపై అనేక పుకారాలు బయలుదేరడంతో విశాలాంధ్రవిషయం తిరుగా వివాదసమస్యగా పరిణమించింది. దానిపై వివరణలు అవసరమయ్యాయి. విశాలాంధ్ర మహాసభ నాయకులు శ్రీ పుల్లారెడ్డి, తదితరులు ఇటీవల కర్నూలుకు సుహృద్భావ రాయబారము వచ్చినప్పుడు విశాలాంధ్ర నిర్మాణము ప్రధాన చర్చనీయాంశం కావడం జరిగింది. హైదరాబాద్ రాష్ట్రంలో ప్రధానంగా తెలంగాణాలో ఏ కొద్దిమందో పట్టణవాసులు తప్ప సామాన్యప్రజలు విశాలాంధ్రనే కోరుతున్నారని వారు స్పష్టంచేశారు; విశాలాంధ్ర నిర్మాణమే తమ లక్ష్యమని ప్రకటించారుకూడా.

కాని తెలంగాణాలో రాజకీయ వాతావరణం విశాలాంధ్రకు సుముఖంగాలేదు. ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావు, కొండా వెంకటరంగారెడ్డి, శ్రీ చెన్నారెడ్డి వంటి ప్రముఖ నాయకులు విశాలాంధ్రకు వ్యతిరేకులుగా వున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు కావాలని, ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం నిర్మించాలని వారు కోరుతున్నారు. విశాలాంధ్రను గురించి వ్యతిరేకాభిప్రాయం ప్రకటిస్తూ "గోలకొండ పత్రిక" 30-7-55 తేది వ్రాసిన సంపాదకీయం, తెలంగాణా నాయకుల మనస్తత్వాన్ని చక్కగా ప్రతిబింబిస్తున్నది.

దీనికితోడు ఢిల్లీనుండి చేరుతున్న వార్తలనుబట్టి చూస్తే ఫజల్ ఆలీకమిషన్ రెండు తెలుగు రాష్ట్రాలను సూచించగలదని స్పష్టమౌతున్నది. రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘం భారతదేశంలో 15 లేక 16 రాష్ట్రాలు ఏర్పాటుచేయాలని సిఫార్సుచేస్తుందని, అందులో కేరళ, మద్రాసు, కర్ణాటక, ఆంధ్ర, హైదరాబాదు, విదర్భ, మహాకోసల్, మధ్యభారత్, రాజస్థాన్, పంజాబ్ (హిమాచల ప్రదేశ్‌తోసహా), ఉత్తరప్రదేశ్, బెంగాలు, అస్సాం, గుజరాత్ - సౌరాష్ట్ర - కచ్‌లతో కలిపి ఒక రాష్ట్రం, బొంబయి రాజధానిగా మహారాష్ట్ర ప్రాంతాలతో ఒక రాష్ట్రం, వుంటాయని విశ్వసనీయంగా తెలుస్తున్నది. హైదరాబాద్ రాష్ట్రంలో తెలంగాణాజిల్లాలు, హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలు, గుల్బర్గా తదితర కన్నడజిల్లాలు మాత్రమే వుంటాయని తెలుస్తున్నది. దీనినిబట్టి రెండు

ఆంధ్రభావతరంగాలు

మా రాజకీయ పరిశీలకుడు

తెలుగు రాష్ట్రాల ఏర్పాటు వుండవచ్చుని, విశాలాంధ్ర కేవలం గగనకుసుమని స్పష్టంగావడంలేదా?

కాని ఆంధ్రకు సంబంధించినంతవరకు ఆంధ్ర కాంగ్రెసు నాయకులలో విశాలాంధ్ర విషయమై భేదాభిప్రాయాలు లేవు. విశాలాంధ్రసమస్య పెద్దరాజకీయ వివాదంగా పరిణమించేటట్లుగావుంది. ఈ విషయంలో

యీ చిక్కు సమస్యల్లో ఎట్లాచెయ్యడానికి తోచక ముఖ్యమంత్రి ఆలోచనా నిమగ్నులై వున్నాడనుకోవచ్చు.

మా సలహా ఏమిటంటే, ముందు ఓబులరెడ్డిగారికి మంత్రిత్వంలో స్థానమిచ్చి, తర్వాత పూర్వాపర సందర్భాలాలోచించి, ఒకమాసం తర్వాత నిర్ణయం జరగడం బాగుంటుంది. హైకమాండు మంత్రిత్వ పరిమితిని తగ్గించమన్నా, కాంగ్రెసులో భిన్నశక్తుల విసికరణ జరిగినప్పుడు అందరిని తృప్తిపరచాలంటే మంత్రివర్గంలో ఒకటిరెండు హెచ్చుస్థానాలుండడం అవసరం. డిప్యూటీమంత్రులుగాని,

సాంఘిక న్యాయం సమకూర్చడం అని చెప్పబడిన ప్రణాళికలక్ష్యాలు, రాష్ట్రప్రణాళిక అంచనాలను పరిశీలించినప్పుడు, ఎంతవరకు నెరవేరగలవన్నదే వివాదాంశంగావుంది.

ఆంధ్రలో నూటికి 70 మంది ప్రజలు వ్యవసాయమే జీవనాధారంగా కలిగివున్నారు కాబట్టి నీటిపారుదల ప్రాజెక్టులకు 65 కోట్ల 93 లక్షలతో ప్రణాళికలో అగ్రస్థానం కల్పించడం, 40 కోట్లు విద్యుచ్ఛక్తికి కేటాయించడం సమంజసంగానేవుంది. ప్రణాళికలో సోమశిలప్రాజెక్టును చేర్చినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాం. కాని వరదనివారణకై

# క్లిష్టసమస్యగాతేలిన మంత్రివర్గ విస్తరణ!

## శ్రీ ఓబులరెడ్డిని తక్షణం మంత్రిగా నియమించాలె!

ఆంధ్రనాయకులు ఏ పరిష్కారమార్గం వెతుకగలరో చూడవలసివుంది.

* * *

ఖేబర్ కర్నూలువచ్చిన సందర్భములో పత్రికావిలేకరుల మూలంగానైనా కాంగ్రెసు శాసన సభ్యుల ముఠా తత్వాల్లోనిగూఢమైవుండే మంత్రివర్గ విస్తరణనుగూర్చిన అశాంతి రేఖలు పొడచూపినవి. శ్రీ తిమ్మారెడ్డికి మంత్రిత్వం యివ్వాలనే అభిప్రాయం ఒకటి, శ్రీ టి. ఎన్. వెంకటసుబ్బారెడ్డికివ్వాలని మరొకపక్షం, శ్రీ ఓబులరెడ్డిగారికివ్వాలని యింకొకవర్గం, తెలగాలకు ఒకస్థానం యిచ్చితీరాలని మరొకగ్రూపు, స్వర్గీయ రామారావుగారి స్థానం కమ్మవారికే రావాలని మరికొందరు - యిట్లా పలురకాలుగా శాసనసభ్యులలోనే ముఠాతత్వాలు, కులతత్వాలు, ప్రాంతీయ తత్వాలు ఆకాశోన్నతుల వెలిగిస్తున్నవి.

ఇంతావచ్చిన చిక్కేమిటంటే తెలగలకు ఒకటివ్వవలెననేది స్పష్టమైన అభిప్రాయం. అది ఎవరాఅనేది అంతచిక్కైన ప్రశ్నకాదు. ఇక తిమ్మారెడ్డికి మంత్రిత్వం యివ్వనప్పుడు టి. యన్. వెంకటసుబ్బారెడ్డికి యివ్వవలసినట్లు ఏర్పడుతున్నది. అట్లా యిస్తామంటే ఓబులరెడ్డిప్రశ్న అడ్డుపడుతున్నది. ఇద్దరూ రెడ్లుగావడం, రాయలసీమ వాసులుగావడం చిక్కు సమస్యగా ఏర్పడుతున్నది. కాంగ్రెసులో విలీనమైన లోక్‌పార్టీకి సంబంధించిన నీరుకొండ రామారావుగారి మరణానంతరం అంతకుముందు అగ్రబలంలోవున్న ఓబులరెడ్డిగారిసమస్య ప్రాబల్యకరంగా ఏర్పడ్డది. విలీనమైన లోక్‌పార్టీకి రెండుస్థానాలైనా యిందరిపాలే అశాంతి హెచ్చుగావుంటుంది. కావున

పార్లమెంటరీ కార్యదర్శులు లేకుండా కొద్ది హెచ్చయినా మంత్రివర్గ విస్తరణ, వీలైతే ఒకేమాటు, చేయడంగూడదమంచిదే. ఆలస్యమయ్యేకొద్ది ముఠాతత్వాలు పెరగడానికి, అశాంతిని రేకెత్తించడానికి అవకాశాలేర్పడవచ్చు. కావున వెంటనే ముఖ్యమంత్రి తక్షణ పరిష్కారానికి పూనుకోవలెను.

* * *

ఆంధ్రలో పంచవర్ష ప్రణాళిక ముసాయిదాను నిన్న ఆంధ్రప్రభుత్వం ప్రకటించింది.

సోమశిలవద్ద ఎంతవరకు డాం నిర్మాణం జరగాలో అంతవరకే జరుగుతుందని, డాం నిర్మాణం పూర్తిచేయడం, కాలువల త్రవ్వకం మూడవ పంచవర్షప్రణాళికా కాలంలోగాని జరగదని చెప్పడం న్యాయంకాదు; డాం నిర్మాణం, కాలువల త్రవ్వకం రెండవ ప్రణాళిక అంతానికే పూర్తిచేయుటకు ప్రభుత్వం పూనికవహించాలె. నెల్లూరు ధర్మల్‌స్కీముకు 15కోట్ల 9లక్షలను కేటాయించినందుకు ప్రభుత్వాన్ని ప్రశంసించవలసియుంది.

# రాష్ట్రపారిశ్రామికాభివృద్ధిదృష్ట్యా ప్రణాళికను 300 కోట్లకు పెంచాలె

రెండో పంచవర్ష ప్రణాళికలో భాగంగానే ఆంధ్రరాష్ట్ర ద్వితీయప్రణాళిక తయారుచేయడం జరిగింది. ఇదిరానున్న ఐదేండ్లవరకు ఆంధ్రరాష్ట్రప్రభుత్వ పాలసీ స్టేట్‌మెంటుగావుండగలదని మనంభావించాల్సివుంది. ఈసారిప్రణాళికపైనుండి తయారుచేయడంగాక గ్రామాలవారీగా తాలూకా, జిల్లాలువారీగా ప్రణాళికలు తయారుచేయడం గొప్పవిశేషం. జిల్లా ప్రణాళికల అంచనాలు మొత్తం 353 కోట్ల 57 లక్షలైంది. కాని ఆర్థిక వనరులలోపం దృష్ట్యా ఆంధ్ర ప్రణాళిక నిర్వహణవ్యయం మొత్తం 244 కోట్ల రూపాయలకు తగ్గించబడింది. సంవత్సరానికి నూటికి ఐదువంతుల చొప్పున జాతీయాదాయం పెంపుదల, పారిశ్రామికాభివృద్ధి, నిరుద్యోగ నిర్మూలన,

ఆంధ్రదేశంలో విశాలమైన కోస్తాప్రాంతముంది. కాని రేవులు అభివృద్ధి జరగనందువల్ల ఎగుమతి దిగుమతి వ్యాపారం తగినంతగాలేదు. చిన్నరేవుల అభివృద్ధిలో నెల్లూరుజిల్లాలో కొండ్లేరువద్ద కొత్తరేవు నిర్మాణ ప్రతిపాదన సంతోషమేకాని, మొత్తం చిన్నరేవుల అభివృద్ధికి కేటాయించిన 75 లక్షలు ఏమాత్రంగా చాలవు. అదనపు మొత్తాలను రేవుల అభివృద్ధికి వ్యయపరచడం అవసరం. గ్రామ ప్రణాళికలకు స్థానికమైన అభివృద్ధిపనులకు ఆర్థిక సహాయం చేయడానికై ప్రత్యేకించిన 11 కోట్లు ఏమూలకూ చాలవు. ప్రణాళిక తలపెట్టిన గ్రామాభ్యుదయం యింతకొద్ది మొత్తంతో సమకూడదుమసాధ్యం. విద్య, వైద్యం, ప్రజా

—చూడు 12వ పేజీ

## కమ్యూనిస్టు ఉద్యమంలో అంతర్గత వైరుధ్యాలు

# నేటి కమ్యూనిజం ఛాందస మతంగా మారింది!

# పార్టీ ఒక కులంగా, నాయకులు దైవాలుగా తయారయ్యారు!

అభ్యుదయసిద్ధాంతంగా, శాస్త్రీయవాదంగా నూరేండ్లక్రితం ప్రారంభమైన కమ్యూనిజం ఛాందస, నిరంకుశ మతతత్వంగా ఎట్లామారిపోయిందో, ఎట్లా మేడిపండుగా పరిణమించిందో, కమ్యూనిస్టులు అధికారానికివచ్చినచోట్ల పార్టీసిద్ధాంతంపేర ఏవిధంగా నిరంకుశ మతంగా మారిందో, యూరపులో వివిధదేశాల కమ్యూనిస్టుపార్టీలలో ఏర్పడిన కలతలు, తిరుగుబాట్లు, బహిష్కరణలు, శిక్షలు, స్వతంత్ర కమ్యూనిస్టుపార్టీల స్థాపన, ఇంతేల ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలోని అంతర్గత వైరుధ్యాలను గురించి శ్రీ జి. సి. కొండయ్యగారు వ్రాసిన వ్యాసాలను వరుసగా ప్రకటిస్తున్నాం. అందులో మొదటిభాగాన్ని యీ క్రింద ప్రచురిస్తున్నాం — —సం. జ. రై.

**శ్రీ జి. సి. కొండయ్య**

పెట్టుబడిదారీవిధానం, అంత వరకూ కని పించిన సమాజ పరిణామ దశలన్నిటికన్నా పుష్టమయినదైనా, మానవుని స్వేచ్ఛను అతి వుదారంగా యిచ్చినట్లు కనిపించినా, ఆర్థిక స్వాతంత్ర్యము లేనట్టి స్వేచ్ఛ అర్థరహితమైపోయింది. అందువలన సోషలిజంలో మానవునికి ఆర్థిక స్వేచ్ఛలభించడమే గాకుండా సంపూర్ణసాంఘిక, రాజకీయస్వేచ్ఛ లభిస్తుందనీ, సోషలిస్టు సమాజ అభివృద్ధి గత సమాజ పరిణామములవలె మానవుని వికాసమునకు అడ్డుగోడకాకుండా, వర్గరహిత సమాజంగా పరిణామంచెంది, దుడుకుప్రభుత్వమనే ప్రత్యేక యంత్రం అంతర్థానమై, తనుతానూ పరిపాలనా వ్యవహారముల నిర్వహించుకొనే సమాజ వాదం (కమ్యూనిజం) వస్తుందని కారల్ మార్క్స్ నిర్ణయించారు.

### నేటి కమ్యూనిజం మార్క్సిజానికి భిన్నం

సాంఘిక శాస్త్రవేత్తగా ఆయన నాటి సమాజ పద్ధతుల పరిశీలించి, దాని ఫలితంగా పుట్టిన్నమర్యే వ్యవస్థ స్వరూపం ప్రపంచం ముందువుంచారు. వారి నిర్వచనం సరిఅయినదా? కాదా? అనేది వారి మరణం తర్వాత నడచిన వందసంవత్సరాల ప్రపంచపరిణామం రుజువు చేయవలసివుంది. మార్క్సిజానికి వారసులుగా తెలియచెప్పిన కమ్యూనిస్టు వుద్యమాలు, అవి నిర్మించిన రాజ్యాంగములు యిందుకు వుదాహరణముగా తీసుకొంటే మార్క్సిజానికి. నేడు కమ్యూనిజంక్రింద చలామణిఅయ్యే రాజ్యాలకు చాలా వ్యత్యాసాలున్నాయనేది స్పష్టం అవుతుంది. ప్రపంచములో అనేక దశలలో అనేక పద్ధతులుగా పరిణామం చెందిన మానవుని అభిప్రాయాలు, కాలగమనంలో అనేక మార్పులు పొందవలసివచ్చింది. రాజకీయ అభిప్రాయాలు కానివ్వండి, మతాభిప్రాయాలు కానివ్వండి, ప్రారంభంలో అవి

### యూరప్‌లో కమ్యూనిస్టుల తిరుగుబాట్లు: స్వతంత్రపక్షాల స్థాపన

అభివృద్ధికరంగానే ప్రదర్శితమవుతాయి. లేని యెడల వాటి పుట్టుకకు, పెరుగుదలకు ఆధారాలుండవు. కాని కాలగమనంలో మారుతున్న సామాజిక పరిస్థితులకు అనుగుణంగా అవి మారనియెడల, మొదట విప్లవోన్నతంగా కనపించినవే, క్రమేపి విప్లవ విఘాతంగా పరిణమిల్లుతాయి. అయితే యీ పరిణామంలో స్థిర సత్యం ఒకటుంది. అదే, మానవుడు ఏ విధానముయొక్క పరీక్షకైనా గీటురాయి మానవునికి ఆయా విధానంయిచ్చే స్వేచ్ఛ. ఈ కొలబద్దతో చూస్తే కమ్యూనిజంగా నేడు చలామణీ అవుతున్న విధానాలకు, మార్క్స్ మనకు వివరించిన కమ్యూనిజానికివున్న తేడా సులభంగా గోచరిస్తుంది. బూర్జువా సమాజం ఎలుగెత్తి చాటిన "స్వాతంత్ర్యం, సౌభ్రాతృత్వం, సమానత్వం" వట్టివాగుడని, మానవునికి ఓటు హక్కు యిచ్చినా, సంపదపై పెత్తనం లేనంతకాలం అతడు ప్రభుత్వ అధినేత కాలేడని, అందువలన అన్నిహక్కులూ కలిగిన సంపూర్ణ ప్రజాస్వామ్యమే సోషలిజం అని కమ్యూనిస్టులు వుద్ఘాటించారు. కాని వారు రాజ్యాంగానికి వచ్చిన చోట్ల అట్టిది మృగ్యమయిపోయింది. దీనికి కారణములు ఏవో చెప్పవచ్చు. కానీ మానవుని అనువులో పెట్టను ఇతర ప్రభుత్వాలు ప్రభుత్వయంత్రాన్ని ఎలా వుపయోగించుకొన్నవో అంతకన్నా ఘోరంగానే కమ్యూనిస్టులు ప్రభుత్వ యంత్రాన్ని వినియోగించుకొంటున్నారు. ప్రజలకన్నా పార్టీయే అగ్రగామిఅని విశ్వసించి పార్టీ నియంతృత్వమును, ప్రజానియంతృత్వం క్రింద చిత్రించారు. ఇది మార్క్సిజానికి భిన్నమైంది

### నిరంకుశ మతంగా మారింది

ఇక కమ్యూనిస్టుతత్వ శాస్త్ర విషయానికి వద్దాం. కాలగమనంలో కమ్యూనిజాన్ని, పార్టీ పరిపాలనకు ప్రతిబింబముగా ఎట్లా చేశారో, కమ్యూనిస్టు తత్వశాస్త్రం ఒకశాస్త్రీయవాదం నుండి, అచంచల, ఛాందస, మతోన్మాదముకన్నా, అధ్వాన్నముచేసి కూర్చున్నారు. ప్రపంచంలో నేడు అమలులోవున్న నైతిక, సాంఘిక, మత పద్ధతులు, కట్టుబాట్లు శాశ్వతం కావనీ, అవన్నీ ఒక పరిణామదశలో మంచి వయినవే అయినా, నేడు అభివృద్ధికి ఆటంకమని, అందువలన శాశ్వత సత్యాలంటూ ఏవీ లేవని, మార్పే స్థిరమైన సత్యమని నిర్వచించిన మార్క్సిజాన్ని, నేటి కమ్యూనిస్టులు ఒక పిడివాదంగా మార్చివేయడంతో ప్రపంచంలో యింతవరకూ కనిపించిన మతాలన్నిటికన్నా దానిని అతినిరంకుశమతంగా తయారుచేశారు. సంఘాలకు, మతాలకు, దైవభక్తిమలకు వ్యతిరేకంగా పోరాడిన కమ్యూనిజం, దాని గమనంలో పార్టీనాయకులను దైవాలుగా, పార్టీని ఒకకులంగా, కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ఒక మత తత్వంగా పోతపోశారు. అందువల్లనే పార్టీఆశయాలనుగాని, దాని సిద్ధాంతములను గాని పార్టీ సభ్యులుసహితం ప్రశ్నించ వీలులేదు. అట్లా ప్రశ్నించువారు అతిఘోరంగా వెలివేయబడడం, అధికారంవున్న దేశాలలో శిక్షించబడడం, అనధికార దేశాలలో నిందించబడుతున్న పద్ధతిని పరిశీలిస్తే మొరటు మతద్వేషాలను మరిపిస్తున్నది కమ్యూనిస్టుపార్టీ చరిత్ర.

రష్యన్ విప్లవం తర్వాత — రష్యన్ కమ్యూనిస్టుపార్టీ ఒక మతంగా తయారయింది. క్యాథలిక్కులకు రోము ఎలా ఒక సంపీఠస్థానమో — పోపు ఎలా మతాధిపతియో — కమ్యూనిస్టులకు మాస్కో, స్టాలిన్‌లు అట్లా తయారయ్యారు. శాస్త్రీయవాదంగా తెలియచెప్పిన కమ్యూనిజాన్ని దుడుకు ఛాందస వాదంగా మార్చివేశారు. అందువలననే నేటి కమ్యూనిజం దాని పరిణామంలో మార్క్సిజానికి దూరమై కరడుకట్టిపోయిందంకన్నా కలుషితమైపోయింది. పెట్టుబడిదారీ విధానంతో విసుగెత్తిన ప్రజలు, నేటి మేడిపండు కమ్యూనిజంపై క్రుంగ్గవచ్చు. కమ్యూనిస్టుపార్టీ అధికారానికివచ్చిన తర్వాత మానవుని తిరుగులేకుండా అనేక రంగులతో నిరంకుశంగా అణచివుండవచ్చు. కానీ మానవుడు తిరుగబడకతప్పదు. ఆలస్యమయినా అతడు విజృంభిస్తాడు. అతడు అజేయుడు. అన్నిరకాల నిరంకుశాలను ఎదిరిస్తూవచ్చిన మానవజాతి, అది యేరూపంలోవున్నా నిరంకుశాన్ని సహించలేదు.

### "ఇండియన్ కమ్యూనిస్టుపార్టీ రాజకీయ కుట్రదారు"

అట్టి సత్యాన్ని నేడు కమ్యూనిస్టు పార్టీలలో చెలరేగిన అంతర్ యుద్ధం తెలియచేస్తుంది. కమ్యూనిస్టుపార్టీ భారతదేశంలో ఆరు నెలలకొక విధానం అనుసరిస్తున్నప్పుడు, నాటివారే ఒక నాటి తెల్లవారుజామున ఇండియా సోషలిస్టు విప్లవదశను చేరుకొందని, అందువలన సోషలిస్టు విప్లవం నేటి దైనందిన కార్యక్రమమని అంటారు. ఆ వాదానికి కొంతమంది బలి అవుతారు. ఆరునెలలు తిరుగకముందే పొరపాటు పడ్డాం, నేటిదశ బూర్జువా విప్లవదశ అంటారు. దానికి మరికొంతమంది బలి! మరలా అది తప్పైపోతుంది. ఇది మనకే గాకుండా కమ్యూనిస్టు పార్టీసభ్యులను సహితం విస్తుపరుస్తుంటుంది. దీనికి కారణం గ్రహించడం సులభమే. ఏ దేశ కమ్యూనిస్టుపార్టీకి గూడ ఆదేశ పరిస్థితుల కనువైన దేశీయ పాలసీలు లేవు. రష్యన్ అంతర్జాతీయ విధానాలే ఆయాదేశాల కమ్యూనిస్టుపార్టీల జాతీయ విధానాలు. అందువల్లే ఇన్నిపట్లేలు. అట్లా కమ్యూనిజాన్ని గాకుండా, స్టాలినిజాన్ని ప్రపంచానికి దిగుమతి చేయడంగా మారిపోయింది కమ్యూనిస్టు కార్యక్రమం. ఇట్టి విధానాల ఫలితంగా పార్టీనుండి లేనకులు వెలివేయబడడం, వెళ్లిపోవడం, మన దేశంలోగూడా జరుగుతూవుంది. కానీ దురదృష్టవశాత్తు ఇట్టి బహిష్కృతులుగూడా, స్వతంత్రించి ఆలోచించలేని మనోదౌర్బల్యానికి గురిఅయిపోయ్యారు. కమ్యూనిజాన్ని ఒక శాస్త్రీయవాదంగా, మానవ పరిణామ శాస్త్రంగాకాక, వ్యక్తిగతంగా, కట్టు సిద్ధాంతంగా స్వీకరించిన కారణంవలన, కమ్యూనిస్టు విధానముల పరిశీలనే మహాపాపంగా భావించే ఛాందస మనస్తత్వానికిలోనైన వీరికి, నిర్మలంగా, నిష్పక్షపాతంగా, శాస్త్రీయంగా, ఆలోచించను కొంతకాలంపడుతుంది. ఆలస్యమయినప్పటికీ, అట్టిఆలోచనలు ఇప్పటికిప్పుడే ప్రారంభంకావడం శుభసూచకం. ఇండియాలోగూడ కమ్యూనిస్టు వర్గాలలో ఆలోచన ప్రారంభమైంది. సిద్ధాంతచర్చలు సాగుతున్నాయి. ప్రపంచవ్యాపితంగా యీ పోరాటం ప్రారంభమైంది. రష్యన్ విప్లవ ప్రభావం, ప్రపంచ ప్రజాపోరాటములపై ఎట్లా ప్రభవించిందో, కమ్యూనిజం పేరుతో సాగే పాశవిక పరిపాలనకు, నియంతృత్వానికి, వ్యతిరేకంగా తలయెత్తే ప్రజా వుద్యమాల ప్రభావం మన

—తరువాయి 11 పేజీలో

పాత్రుడుగారి బాలసంజీవిని [రిజిష్టర్డు]
పిల్లల లివర్ అండ్ స్ప్లీను వ్యాధులను నివారించును
డాక్టర్ పిల్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్
19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు - 4. ఫోను నెం 85254 రు.
బ్రాంచి:- 7, సారంగపాణికోవిల తూర్పువీధి - కుంభకోణము.
అన్ని మందుల షాపులలోను దొరకును

కాకర్ల కామాక్షయ్యగారి పక్షవాతనివారణడిపో.
మా "భువనేశ్వరీగులికలు (రిజిష్టర్డు) పక్షవాతం, రుద్రవాతం, ... తిమ్మిర్లను త్వరలో గ్యారంటీగ కుదుర్చును. మా ఫోటో ట్రేడ్‌మార్కు గల ఔషధము మాత్రమే వాడుము.
వ్యాధి వివరములు తెలుపుడు - యింతవరకు మించినది ప్రపంచంలో లేదు.
ఒకవారమునకు ఔషధము రూ. 7-0-0 లు. ప్యాకింగ్‌పోస్టేజి వేరు.
"ఆయుర్వేద కేసరి" - "వైద్యవిశారద" "కవిరాజ్" కాకర్ల వెంకటప్పయ్య,
... స్పెషలిస్టు (రిజిష్టర్డు) ఆయుర్వేద ప్రాక్టీషనరు - 333, ... వీధి - నెల్లూరు.

దేశంలోని ప్రధాన పరిశ్రమలలో ఒకటైన

# రైస్‌మిల్లు పరిశ్రమను తుదముట్టించ వద్దు !

## రైస్‌మిల్లింగు కమిటీ సిఫారసులకు నెల్లూరు రైస్‌మిల్లు ఓనర్ల వ్యతిరేకత

### దంపుడు బియ్యం పరిశ్రమను క్రమంగా అభివృద్ధి పరచమని సూచన

నెల్లూరుజిల్లా రైస్‌మిల్లు యజమానుల మహాసభ గత 24వతేది శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారి అధ్యక్షతన జరిగింది.

ఈ దిగువ వుదహరించిన అంశాలపై పూర్తి పరిశీలన జరుగువరకు, రైస్ మిల్లింగ్ కమిటీ సిఫారసుల ఆధారంగా ఎలాంటి చట్టాన్ని చేయవద్దని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించబడింది.

ప్రభుత్వ పరిశీలనకు సూచించిన అంశాలివి:-

(1) ప్రస్తుతం వుత్పత్తి అవుతున్న, ఇకముందు ప్రాజెక్టులమూలంగా వుత్పత్తికాగల ధాన్యాన్నంతటిని చేతితో దంపించడం సాధ్యపడుతుందా?

(2) తవుడుపోకుండా వుండే మిల్లు బియ్యం, కొద్దిగా పాలిష్ చేసిన మిల్లుబియ్యం, దంపుడు బియ్యం - యీ మూడింటిలోని విటమిన్ల శాతాన్ని పరిశీలింపజేయవలెను.

(3) బర్మా, చైనా, జపాన్ లాంటి వ్యవసాయ దేశాలలో ధాన్యంనుండి బియ్యాన్ని ఏవిధంగా తయారుచేస్తున్నది పరిశీలించవలెను.

(4) తవుడుపోని మిల్లుబియ్యం, కొద్దిగా పాలిష్‌చేసిన మిల్లుబియ్యం, దంపుడుబియ్యం- వీటిని తయారుచేయుటలో ఒక్కొక్కదానికయ్యే వ్యయంలెక్క తీయవలెను.

(5) తన ధాన్యాన్ని తన అవసరాల నిమిత్తం అప్పటికప్పుడే అమ్ముకునే ఉత్పత్తిదారుకు ఎలాంటి నష్టం కలుగజేయకుండా, ధాన్యాన్నంతా దంపుడు బియ్యంగా తయారు చేయడం సాధ్యమా అనేది పరిశీలించవలెను.

(6) నేటి యంత్రయుగంలో, ఎక్కువ శ్రమతోకూడిన ధాన్య దంపకమునకు కార్మిక వర్గాలను నిర్బంధించగలమా అనేదికూడా పరిశీలించవలెను.

(7) దేశ వ్యాప్తంగా రైసుమిల్లులన్నిటిని మూసివేయడంవల్ల వ్యాపారంపై దాని ప్రభావాలను పరిశీలించవలెను.

(8) దేశంలోని ప్రధాన పరిశ్రమలలో ఒకటైన రైసుమిల్లు పరిశ్రమను తుదముట్టించడం జాతికి అపకారం చేయడంకాదా అనేదికూడా పరిశీలించవలెను.

(9) ఇతర పరిశ్రమలన్ని రోజుకు 8 గంటలు పనిచేస్తుండంగా, రైసుమిల్లుమాత్రం 6 గంటలు పనిచేయవలెనన్న రైసుమిల్లు యజమాని ఎంత నష్టానికి గురికావలసి వుంటుందో గమనించవలెను.

వాణిజ్యపరంగా సాధ్యంగాని దంపుడు బియ్యముకు మారుగా, అందులోని విటమిన్లన్ని వున్న తవుడుపోని మిల్లు బియ్యం, కొద్దిగా పాలిష్‌చేసిన మిల్లు బియ్యాన్ని ప్రోత్సహించవలెనని, రైస్‌మిల్లింగ్ కమిటీ సూచనలు రైసుమిల్లు యజమానులకు, ధాన్యం వుత్పత్తిదార్లకుకూడా నష్టదాయకమని, దీనివల్ల రైతులు ఆహార ధాన్యాలకుబదులు, వ్యాపారపంటలను పెదతారని హెచ్చరించబడింది.

#### మంత్రికి నివేదిక

కేంద్ర ఆహారవ్యవసాయమంత్రికి, 24 తేది మహాసభ తీర్మానాలతోపాటు, సంఘ అధ్యక్షుడు శ్రీ చుండూరు కిన్నయ్యశెట్టిగారు, ఒక నివేదికగూడా సమర్పించారు.

50 సంవత్సరాలుగా, దేశంలోని ప్రధాన పరిశ్రమలలో ఒకటైన రైసుమిల్లు పరిశ్రమ స్థానే, దంపుడుబియ్యం పరిశ్రమను ప్రవేశ పెట్టడం అసాధ్యమని నివేదికలో తెలియ చేయబడింది. రైసుమిల్లు పరిశ్రమమీద 500 కోట్ల రూపాయలు పెట్టుబడివుందని, రైసుమిల్లులు యితరవిధంగా దేనికి వుపయోగపడేవి కానందున, రైసుమిల్లింగ్ కమిటీ సూచనలు అమలుజరిగితే యీ పెట్టుబడి అంతా దండుగైపోతుందని, రైస్‌మిల్లు ఓనర్లు న్యాయమైన పరిహారం పొందని అవస్థలైనప్పుడు, రెండవ ప్రణాళికకు ఆర్థిక వసతిని సమకూర్చ

—కొరవ 9 పేజీలో

యుగోస్లావియాలో ప్రధాని నెహ్రూకు విందు



యుగోస్లావియా రాజధానిలో ప్రధాని నెహ్రూ గౌరవార్థం కేంద్రమంత్రిమండలిచే చేయబడిన విందులో మార్షల్ టిటో, జవహర్లాల్ నెహ్రూగారలు.

# ప్రపంచ సుడిగుండం

### జెనీవా సమాలోచనల సింహావలోకనం

గతవారం జెనీవా శిఖరాగ్ర చర్చల అనంతరం వెలువడిన ప్రకటనల తర్వాత ప్రపంచ రాజకీయ వాతావరణంలో క్రొత్త ఆశలు - కొత్త భావాలు - క్రొత్త ధోరణులు గోచరిస్తున్నాయి. యివి అభివృద్ధిఅయితే కొంతకాలానికి అంతర్జాతీయ సంబంధాలు పూర్తిగా మారిపోవుటేగాక, వాటి ప్రభావం ఆయా దేశాల అంతరంగిక పరిస్థితులలోకూడ కానవగును.

అగ్రరాజ్యాధిపతులు సమాధానపడుటకు జెనీవాలో చేరలేదు. పరస్పరం తమయభిప్రాయాలను ఒకరికొకరు తెలియజేసుకోడానికే వారక్కడచేరారు. జెనీవా శిఖరాగ్ర చర్చలవల్ల లాభమేమీ వుండబోదని అపశ్రుతులు పల్కినవారెందరోగలరు. జెనీవా సమాలోచనలు విఫలమైతే ప్రపంచంలో భయంకరమైన విరాగపరిస్థితులేర్పడి, ప్రపంచం కనివిని యెరుగని సంక్షోభానికి గురికాగలదని గూడ భావించినవారు గూడ లేకపోలేదు. ప్రపంచాన్ని వేధిస్తున్న ముఖ్యమైన విభేదాలను - కలతలను జెనీవాసమావేశం పరిష్కరించలేదు. కాని యికమీదట జరిగే రాయబారాలు సమాలోచనలన్నీ సఫలమౌతాయని చెప్పడానికి వీల్లేదు; చిక్కులు, ప్రతిష్టంభనలు ఏర్పడవచ్చుకూడా. జర్మనీ ఏకీకరణ, యూరపు భద్రత విషయాల్లో విదేశాంగ మంత్రులమధ్య ఏకాభిప్రాయం లేనందువలననే ప్రతిష్టంభన తప్పదేమోననిపిస్తున్నది.

కాని మనస్సులలో ఏర్పడివున్న అనుమానాలు ద్వేషభావాలు సమసిపోవడం ఏమంత చిన్న విషయంకాదు. జెనీవాసభ సాధించిన ఘనవిజయమే యిది. అది ఒక "మానసిక"మైన సంఘటనగా కొందరు భావించవచ్చు. ప్రచ్ఛన్నయుద్ధ దశలో రాజ్యాంగవేత్తలు ఏకదృష్టితోచేసే పిడివాదాల పునరుక్తిస్థానంలో ఈసారివాస్తవికమైన, మితవాద, సహనధోరణి ప్రదర్శింపబడడం గొప్ప విశేషం. ధ్యేయం చేరడం కష్టతరమేగావచ్చు. కాని జెనీవాలో ప్రదర్శించబడిన సుహృద్భావం, సమాధానభావాలు సులభంగా తొలగిపోజాలవు. జాతీయ ప్రయోజనాలు, నేటి ప్రపంచబల సంతులనములపై అవి ఆధారపడివుండుటే అందుకు కారణమని చెప్పాలి.

జెనీవాసభ, రాజకీయ వాతావరణంలో తెచ్చిన మార్పును తోసిపుచ్చడానికి చిన్నపుచ్చడానికికూడా వీల్లేదు. ఖచ్చితమైన ఒప్పందంకాకపోయినా, కనీసం ముఖ్యమైన యూరపు ఆసియా సమస్యలపై పరస్పరం ఏకాభిప్రాయానికైనా వచ్చివుంటారు. పశ్చిమ జర్మనీ, అట్లాంటిక్ రాజ్యాల సంధి—తప్పనిసరి అని, ప్రస్తుత పరిస్థితుల్లో వాటిని మార్చుటకు సాధ్యంకాదని రష్యానాయకులు మార్షల్ బుల్గనిన్, క్రుశ్చేవ్‌లు అంగీకరించారనే చెప్పాలి. ఈ సమస్యలపై వారి అభిప్రాయాలలో మార్పు వచ్చిందని కాదు, గాని తమ కర్తవ్య నిర్వహణకొరకు యుద్ధంచేయడానికిమాత్రం యిష్టపడుటలేదు. యుద్ధ ప్రమాదంతో కూడివుండిన పరస్పర అవిశ్వాసాలు, వ్యతిరేకతలు తొలగిపోయాయి. ఈ వారం జెనీవాలో జరిగే అమెరికా—చైనా రాయబారుల సమాలోచనలు, రాబోవు మార్షల్ బుల్గానిన్ యొక్క బ్రిటన్ సందర్శనం, వాషింగ్టన్ మాస్కోల మధ్య ఉన్నతాధికారుల సమాలోచనలు, సందర్శనాలు జరుగనున్నాయనే యిచ్చోట్లను బట్టి జూస్తే "జెనీవా ప్రభావం" వ్యక్తమైపోతూంది. సోవియట్ నాయకులుగూడ తమ మైత్రీ సంభాషణల్లో, శాము కమ్యూనిజానికే కట్టుబడివున్నా, స్టాలిన్‌తోనే నిరంకుశాధికారం నశించిందని మంత్రివర్గంయొక్క సమష్టి బాధ్యతనే అమలుపరుస్తున్నామని పశ్చిమ రాజ్యాధిపతులకు నచ్చచెప్పడం జరిగింది. తమ ప్రత్యేక జీవనవిధానములను, ఆర్థిక విధానములను ఆచరించి చూపెట్టుట కవసరమైన శాంతికాలానికైనా వారు పశ్చిమ రాజ్యాలను కోరడం జరిగింది. ఇవన్నీ అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవరును ఎంతో సంతృప్తిపరచినవి. కాబట్టే సోవియట్ నాయకులపట్ల ఆయన సామరస్య సుహృద్భావాలను ప్రకటించడంజరిగింది. రష్యాతో నేరుగా రాయబారాలు సాగించాలనేవరకు ఐసెన్‌హోవర్ వెళ్ళాడు. సోవియట్ - అమెరికా స్నేహంలో తామెక్కడ వదిలివేయబడతామోననే భయంతోనే మార్షల్ బుల్గానిన్‌ను ఆంథోనీ యీడెన్ బ్రిటన్‌ను సందర్శనకు పిలిచినట్లు. అమెరికా గూడ సోవియట్‌తో మైత్రీ సంబంధాలను వదిగాలోరాదని పరిశీలకులు భావించేటంతగా పరిస్థితులేర్పడ్డాయి.

- ★ జెనీవా సమావేశం సాధించిన సత్ఫలితాలు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినవి.
- ★ మలయా ఎన్నికఫలితాలు బ్రిటిష్ రాజనీతికి తీవ్రమైన పరీక్షగా పరిణమించింది.
- ★ కల్లోలితంగావున్న దూరప్రాచ్య సమస్యల పరిష్కారానికి జెనీవా సుహృద్భావం అత్యంతావశ్యకం.

జెనీవా సమావేశకాంతి ప్రకటనలలో ప్రస్ఫుటంగా లేకపోయినా, ప్రచ్ఛన్న యుద్ధాన్ని అంతమొందించుటకు, ప్రపంచ భద్రత, శాంతి పరిరక్షణకు అగ్రరాజ్యాలు ఒక ఒడంబడికకు వచ్చాయని భావిస్తున్నారు. పరిస్థితులిట్లా పరిణమిస్తాయని ఎవ్వరూ కలలోనైనా యెంచలేదు. ఇది మహాద్భుతంగదా! కావుననే జెనీవా సమావేశం, చరిత్రలో సువర్ణాక్షరాలను లిఖించుకోగలదని చెప్పక తప్పదు.

—కొరవ 9-వ పేజీలో

## చందాదారులకు మనవి:

తాము జాబులు వ్రాయునపుడు గాని, చందాలు పంపునపుడుగాని, చందా నెంబరు తప్పక తెలుపుతుండండి, అడ్రసు పూర్తిగా వ్రాస్తుండండి. లేకున్న వాటిమీద చర్యజరుపుటకు ఆలస్యమౌతుంది.

—మేనేజరు. జమీన్ రైతు.



# జమీన్ రైతు

5—8—1955 శుక్రవారం

శ్రీ మన్మథ. శ్రావణ, బహుళ విదియ



## బుడతకీచుల అమానుష చర్యలు

**గోవా విమోచనోద్యమం తీవ్రతరమయ్యే కొలదీ పోర్చుగల్ అధికారుల దౌష్ట్యాలు మితిమీరుతున్నాయి.**

నిరాయుధులైన శాంతియుత సత్యాగ్రహులపై తుపాకి కాల్పులు సాగిస్తున్నారు; అమానుషంగా సత్యాగ్రహులను హింసలపాలు చేస్తున్నారు. గోవాలో నేడు సివిల్ పరిపాలన సాగుటలేదు; సైనిక పాలన విలయతాండవం చేస్తున్నది. గోవానుండి చేరుతున్న వార్తలనుబట్టి, గోవాలో ప్రవేశించే ప్రతి సత్యాగ్రహవలంటీరును తుపాకులతో కాల్చి చంపడానికి పోర్చుగల్ అధికారులు నిర్ణయించడం, రాక్షస చర్యలకు గడంగడమే. ఇది సహించరాని విషయం.

ఆగస్టు 1 వ తేదీన గోవాలో ప్రవేశించిన పంజాబుకు చెందిన సత్యాగ్రహదళానికి చెందిన సత్యాగ్రహి శ్రీ బి. కె. థోరట్ తుపాకి గుండ్లకు గురి అయి మరణించాడు. ఈ అమరజీవికి స్వాతంత్ర్యయోధునకు మా జోహార్లు! తుపాకి కాల్పులవల్ల తీవ్రంగా గాయపడిన దళనాయకుడు శ్రీ మహిత్‌లోమనంది, దళ సభ్యులు శ్రీ గోతశేకర్, శ్రీ నిత్యానందసాహా గారల ప్రమాద స్థితి భారత ప్రజల మనస్సులను ఆందోళన గలిగిస్తున్నది. పోర్చుగల్ పాలకుల దౌష్ట్యానికి బలియైన అమరజీవులలో శ్రీ థోరట్ ద్వితీయుడు. జైలులో పోర్చుగల్ పోలీసులచే చచ్చినదాకా కొట్టబడి, అమీచంద్ గుప్త మరణించడం పాఠకులకు తెలిసిన విషయమే. గోవా సత్యాగ్రహంలో పాల్గొన్న జనసంఘసత్యాగ్రహులు తీవ్రంగా గాయపడి రోజిరోడ్ ఆసుపత్రిలో చేర్చబడ్డారని తాజావార్తలు తెలియజేస్తున్నాయి.

గోవాలో బుడతకీచుల దౌష్ట్యాలు అమానుష చర్యలిట్లా కొనసాగవలసిందేనా? మనం గోవా విషయంలో కేవలం ప్రేక్షకులమేనా? భారత ప్రభుత్వం యీ ప్రమాదకర పరిస్థితిని నివారించుటకు తక్షణ చర్యలు తీసుకోవడం అవసరం.

గోవానుండి పోర్చుగీసువారు వారంతటవారు వైదొలగుటకు ప్రోద్భలపరచేంతగా ప్రపంచ ప్రజాభిప్రాయం ఒక స్వరూపం ధరించేవరకు వేచియుండమని కోరడం న్యాయంకాదు. "స్వరాజ్యం మా జన్మహక్కు" ని కోరిన గోవనులను హింసలు పాల్జేస్తూ వారిపై బుడతకీచులు కసితీర్చుకుంటుంటే ప్రజలెంతకాలమని ఓర్పువహించి యుండగలరు? ఇండియా ప్రభుత్వ విధానాన్ని మన బలహీనతగాఎంచినందున పోర్చుగల్ వలసఅధికారులు గోవానుండి వైదొలగే సూచనలెక్కడా కనుపించడంలేదు.

గోవా సమస్య భారత ప్రజల ప్రతిష్ఠ, ఆత్మగౌరవాలకు సంబంధించినట్టిది. కావున యీ విషయంలో కాదో, ఔనో తేల్చివేయడం అత్యవసరం.

## పల్లెటూళ్లు

### కావలి కాలేజి

కావలి కాలేజీ స్టూడెంట్సు యూనియన్ ఎన్నికలు గత 15 తేదీ జరిగినవి. ఐక్యప్రజాస్వామ్య విద్యార్థి సంఘటన, కమ్యూనిష్టు విద్యార్థి ఫెడరేషన్ అభ్యర్థులమధ్య పోటీ జరిగింది. ఛైర్మన్‌గా ఏ. నరసింహాచారి, కార్యదర్శిగా కుమారి యల్. వరలక్ష్మి గారలు ఫెడరేషన్ అభ్యర్థులను ఓడించి విజయం పొందారు. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరములో మాత్రం ప్రజాస్వామ్య విద్యార్థి సంఘాల అనైక్యతవల్ల, ఫెడరేషన్ అభ్యర్థి 18 ఓట్ల మెజారిటీతో గెల్చాడు. సంయుక్తకార్యదర్శిగాకూడా ఫెడరేషనుకు చెందిన సారంగపాణి 8 ఓట్లతో గెలుపొందాడు. ఇందులో విశేషమేమంటే ఐక్య సంఘటన అభ్యర్థులు వందల తేడాతో విజయం పొందగా, ఫెడరేషన్ అభ్యర్థులు 'చావుదప్పి కన్నులొట్టబోయి' నట్లుగా స్వల్పతేడాతో గెల్చారు.

విజయముపొందిన ఐక్యవిద్యార్థి సంఘటన అభ్యర్థులు "జమీన్ రైతు" ద్వారా విద్యార్థులకు తమ ధన్యవాదములు తెల్పుతున్నారు.

—వై. యస్. చౌదరి.

### బిరుదవోలు శ్రమదానం

పొదలకూరు జాతీయవిస్తరణ కేంద్రంవారి ఆధ్వర్యాన, బిరుదవోలు హరిజనపాలెంలో 30 తేది శ్రమదానోత్సవం జరిగింది. జిల్లా కలెక్టరు శ్రీ యం. బి. రాజారావు, యితర జిల్లాఅధికారులు, యువకులు, స్త్రీలు షుమారు వెయ్యిమంది రోడ్డు నిర్మించుటద్వారా శ్రమదానం చేశారు. ఈ సందర్భములో జరిగిన సభలో కలెక్టరుగారు వుపన్యసిస్తూ స్వయంకృషి, సహకారభావం, సమష్టిక్షేమం - వీటి విలువనుగూర్చి పురోద్భోధించిరి.

ఈ వుత్సవానికొచ్చిన అతిథులను గ్రామస్థులు తేనీటివిందుతో తనియింపజేసిరి.

—ఒక విలేకరి.

ఇక్కడ శ్రమదానంద్వారా ముక్కాలు ఫర్లాంగు రోడ్డువేయబడిందని, యీ పని ఖరీదు షుమారు 20 రూపాయలువుంటుందని, కాని దీనికైనఖర్చు అన్నీకలిపితే వెయ్యికి మించివుంటుందని, దీనివల్ల నష్టమేగాని, లాభం లేదని ఒక పాఠకునినిమర్శ. కాని, యిందులో కేవలం అయినపనికి, ఖర్చుకు లెక్కవేయడం సబబుగాదు. ప్రజలలో వుత్సాహాన్ని కల్గించుటకు, సమష్టికృషికి వారిని ప్రోత్సహించుటకు యిలాంటి వుత్సవాలు వుపయోగపడతవేగాని, కేవలం వీటివల్ల పని నెరవేరుతుందనుకోవడం పొరపాటు. అయితే శ్రమదానోత్సవాల లాంటి ఆదర్శప్రాయమైన కార్యక్రమాలలో పాల్గొన్నపుడు అధికార్లు ప్రయాణపుబత్తా తీసుకోకుండడం వుచితంగా, ఆదర్శంగా వుంటుంది. ఇదీగాక బ్యాండుమేళంలాంటి ఆర్భాటాలు యీ వుద్యమ విలువనే తగ్గిస్తవనేదికూడా గమనించవలెను.

### పొదలకూరు హరిజన 'డే'

జాతీయ విస్తరణ కేంద్రంవారి ఆధ్వర్యమున 30 తేది హరిజన దినోత్సవం బహుఘనంగా జరిగింది. కలెక్టరు శ్రీ రాజారావుగారు అధ్యక్షత వహించారు. శ్రీమతి అల్లాడి అన్నపూర్ణమ్మ, నెల్లూరు హరిజన హాస్టలు బాలికలు, అధికారులు, అనధికారులు పెక్కుమంది యీ వుత్సవంలో పాల్గొనిరి. గ్రామములో వూరేగింపు అనంతరం, హరిజనులు ఈశ్వరాలయంలో ప్రవేశించి, దేవుని దర్శనంచేసుకొని ఆశీర్వాదమును పొందిరి. ఆలయము ఆవరణంలో కలెక్టరుగారి అధ్యక్షతన జరిగినబహిరంగసభలో శ్రీమతి అన్నపూర్ణమ్మ, ఏనుగ పట్టయ్య, రాయప్పప్రభృతులు అస్పృశ్యతా నివారణగూర్చి వుపన్యసించిరి. అప్పల ఆంజనేయులుగారు స్థానిక పాఠశాలకు అమరజీవి ఫొటో చిత్రాన్ని బహూకరించిరి. రాత్రి సహపంక్తి భోజనం జరిగింది.

తాను స్వగ్రామంలో వున్నా, లేకున్నా ఈ కార్యక్రమాన్ని ప్రతినెల శ్రద్ధగా నిర్వహిస్తున్న కలెక్టరు రాజారావు, తదితర సంఘ సేవకులను పొట్టి శ్రీరాములుగారు స్వర్గంనుండి ఆశీర్వదించిరి.

—ఇస్కా వసంతకుమార్

### నాటకం

ఈ వుత్సవాల సందర్భంలో, నెల్లూరు జిల్లా నాన్‌గజెటెడ్ అధికారుల నాటకసమాజంవారు, 'రామరాజ్యం' అను నాటకమును చక్కగా ప్రదర్శించిరి. పంచవర్ష ప్రణాళిక, జాతీయ విస్తరణ కార్యక్రమం, హరిజన సంక్షేమం, మున్నగు దేశాభ్యుదయ కార్యక్రమములను వివరిస్తూ విజయవాడ వాస్తవ్యులు శ్రీ సీతంరాజుగారు రసవత్తరమైన నాటకాన్ని రచించారు. కలెక్టరుగారిప్రోత్సాహము, టి. వి. కామేశ్వరరావుగారి కృషి నాటకప్రదర్శనాన్ని విజయవంతంజేసి, 5 వేలమంది ప్రేక్షకులకు వినోదంతోపాటు, విజ్ఞానాన్ని కలుగజేసినది. నాటక రచనలోని ప్రదర్శనములలోని లోటుపాట్లనుగుర్తించి సూచించుటకు జడ్జీలు నియమింపబడిరి.

### గ్రామనాయకులకు శిక్షణ

గత 28, 29, 30 తేదులందు, పొదలకూరులో, జాతీయవిస్తరణ కేంద్రమువారి ఆధ్వర్యమున గ్రామనాయకులశిక్షణ శిబిరం నిర్వహింపబడింది. 51 గ్రామాలకు చెందిన 110 మంది నాయకులు శిబిరంలో శిక్షణ పొందిరి. శిబిరానికి జిల్లా అగ్నిమాపకదళాధికారి శ్రీ బి. వెంకటేశ్వరరావుగారు ప్రారంభోత్సవం జరిపిరి. జిల్లాలోని వివిధశాఖాధిపతులు వారివారిశాఖలకు సంబంధించి శిక్షణ నిచ్చిరి. శిక్షణ ఆఖరిరోజు – 30 తేది – కలెక్టరు శ్రీ రాజారావు, జిల్లాప్లానింగు ఆఫీసరు శ్రీ కృష్ణమాచారిగారలు గ్రామనాయకుల బాధ్యతలనుగూర్చి ముచ్చటించిరి.

— ఒ. వి.

* * *

### కురిచేడు వీడ్కోలు

హైస్కూలు హెడ్మాష్టరు శ్రీ కె. చిదంబరంగారు విడవలూరుకు బదిలీఅయిన సందర్భంలో, గత 27 తేది వీడ్కోలుసన్మానం జరిగింది. పలువురు చిదంబరంగారిసేవను కొనియాడారు. తేనీటివిందు జరిగింది.

— అవంచ విశ్వనాథం

## జనవాణి

**ఈ శీర్షికక్రింద వివిధ సమస్యలనుగూర్చి పాఠకులు చర్చించవచ్చు. తమ తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వెలిబుచ్చవచ్చు. వ్యక్తిగత దూషణలకుమాత్రం యిది వేదికకాదు. —సం. జ. రై.**

### సోమశిల ప్రాజెక్టు

గత మూడుమాసాలుగా నెల్లూరుజిల్లాలో సోమశిల ప్రాజెక్టుకై సాగిన ఆందోళన నెల్లూరుజిల్లా ప్రజలలో ప్రాజెక్టుకొరకై తిరిగి ఆశలు రేకెత్తాయి. పదువందల గ్రామలలో లక్షాచిల్లర సంతకాలు సేకరించడం – ఎచ్చట ఏసభ జరిగినా సోమశిల రెండవ పంచవర్ష ప్రణాళికలో కలపమని తీర్మానాలు చేయడం, పెద్దఎత్తున వందలాది ప్రతినిధులతో – వేలకొలది ప్రజలతో జిల్లా సోమశిలప్రాజెక్టు మహాసభ గతమాసాంతంలో గూడూరులో జరగడం – నెల్లూరు – గూడూరు సభలలో ఎన్నుకొన్న రాయబారకమిటీ సభ్యులు గత నెల 20 వ. తారీఖున కర్నూలులో మంత్రులతో కలుసుకోవడంలాంటి కార్యక్రమం నిజంగా కొన్ని ఆశలరేకెత్తించడంలో ఆశ్చర్యలేదు. ప్రతిసారి ఎన్నికలు వచ్చినప్పుడు సోమశిల అతి ప్రధానసమస్యకావడం – ఎన్నికలలో నిలబడినవారు దానికొరకై తాము తీవ్రకృషిచేస్తామని వుదారంగా వాగ్దానములు చేయటం మామూలుకూడా అయింది. ప్రధానంగా గత ఎన్నికలలో సోమశిలపై ప్రజలు వుూహాసమ్మకాలు పెట్టుకున్నారు. రెండవ పంచవర్ష ప్రణాళికలో తప్పనిసరిగా మన ప్రాజెక్టుకు స్థానంవుంటుదంని ఆశించారు. కాని ప్రజల ఆశలను పరిపాలకులు మరొకమాటు నిరాశ చేశారు. 20 వ. తేదీ మన మంత్రులతో జరిపిన రాయబారంవలన ఒక్క విషయం స్పష్టమైపోయింది. సోమశిలప్రాజెక్టును రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్చలేదు – చేర్చేప్రయత్నం ప్రభుత్వం చేయబోవటంకూడా లేదనేది స్పష్టమైపోయింది. పరిపాలకులపై ప్రజలు పెట్టుకొనిన భ్రమలు బ్రద్దలైనాయి. ఇక మిగిలిందేమిటి? అనేదే మనముందున్నప్రశ్న. ఏదోఒక తీవ్రవుద్యమం సోమశిలకై సాగించితేతప్ప సోమశిలప్రాజెక్టును గురించి ప్రభుత్వం వినిపించుకొనే స్థితిలో లేదు. అందువలన నిజంగా మనం సోమశిల కావాలనుకుంటే – తీవ్ర కార్యక్రమం అవసరం. యీ విషయమై ప్రజలు తమ అభిప్రాలను వ్యక్తీకరించుతూ జమీన్ రైతులో ప్రకటించమని కోరుచున్నాము. ఎందుకంటే త్వరలో యీ విషయమై ప్రజాభిప్రాయమునకు ఒకరూపమిచ్చి కార్యక్రమం నిర్ణయించుకొనవలసివుంది.

నెల్లూరు జి. సి. కొండయ్య

### నెల్లూరు మహిళా కళాశాల

నెల్లూరులో స్త్రీల కళాశాల ఆవశ్యకతను గురించి పురప్రముఖులిదివరకే వ్రాసియున్నారు. నాకు తోచిన రెండు విషయములను మీ పత్రికద్వారా తెలుపుటకు కుతూహలపడుచున్నాను.

కొన్ని సర్కారు జిల్లాలలో ఒక్కొక్క పట్టణంలోను 3, 4 కళాశాలలుండగా విద్యావిషయములో వెనుకబడిన సింహపురములో రెండు కళాశాలలుమాత్రం యుండుట శోచనీయము. అందులోను ఒక్క కళాశాలలో

—కొరకు 12 వ పేజీలో

# ఈవారంలో— మన దేశం

★ కాశ్మీరు విషయంలో నూతన దృక్పథం, క్రొత్త కృషి యవసరం.

★ ప్రణాళికల పేరుతో నాయకులు ప్రజలకు కల్గిస్తున్న ఆశలు, ప్రణాళిక అమలుకు కేంద్రప్రభుత్వ ఆర్థికలోపం – ప్రణాళికవేత్తలకు చిక్కుసమస్యలయ్యాయి.

★ ప్రజాసోషలిస్టు పార్టీలోని చీలికలు ప్రజాస్వామ్యానికి, సోషలిస్టు వుద్యమానికి తీరని నష్టం.

★ ఏటేటా అపార నష్టాలు, బీభత్సం కల్గిస్తున్న కోసీ బ్రహ్మపుత్రానదుల వరదల బాధనుండి ప్రజలను రక్షించుటకు తక్షణ చర్యలు తీసుకోడం ప్రభుత్వ కనీస ధర్మం,

★ హిందూ వారసత్వం బిల్లు సమష్టి కుటుంబ విచ్ఛిత్తికి దారితీసినా, వరకట్నాల నిర్మూలనకు, స్త్రీ పురుషులమధ్య సమానత్వానికి కొంతగానైనా దోహదం కల్గిస్తున్నది.

## కాశ్మీరుసమస్య

గతమాసం కాశ్మీరునుగురించి ఇండియా దేశీయవ్యవహారాల శాఖామంత్రి శ్రీ గోవింద వల్లభ్ పంత్ చేసిన ప్రకటన పాకిస్తాన్‌లో ఆగ్రహావేశాలను రేకెత్తించింది. పాకిస్తాన్ పత్రికలు, మంత్రులు కాశ్మీరువిషయములో ఇండియా అంతర్జాతీయఒప్పందాలను భగ్నంచేస్తున్నదని కేకలేశారు. ఇండియా-పాకిస్తాన్ సరిహద్దుల్లో ఇండియా సైన్యాలు సమీకరించబడుతున్నాయనేంతవరకు దుష్ప్రచారం సాగింది. కాశ్మీరునుగురించి పంత్ అసమంజసంగా ఏమీ మాట్లాడియుండలేదు. కాశ్మీరు భవిష్యత్తును నిర్ణయించేటప్పుడు, పాకిస్తాన్ దురాక్రమణానంతరం కాశ్మీరులో రాజకీయంగా ఆర్థికంగా ఏర్పడిన పరిణామాలను దృష్టిలో నుంచుకోవాలని మాత్రమే పంత్ చెప్పారు. యిదేమీ విస్తారమైన ప్రకటనగాదు. యూరపు పర్యటన నుండి నెహ్రూ తిరిగివచ్చిన తర్వాత పంత్ ప్రకటనగురించి పాకిస్తాన్ ప్రధాని కోరిన వివరీకరణకు జవాబుగా పాత ఒప్పందాలను ఇండియా ఎప్పుడూ గౌరవించగలదని నెహ్రూ హామీయిచ్చారు. ఇండియా ప్రత్యుత్తరంలో గలపూర్తివిషయాలు తెలియడంలేదు. కాశ్మీరు విషయంలో క్రొత్తదృక్పథంమాత్రం అవసరం. కాశ్మీరు సమస్యా పరిష్కారంలో క్రొత్త కృషి యవసరమని ఇండియా పాక్ ప్రధానుల కడపటి సమావేశంలో ఏకాభిప్రాయం వెలిబుచ్చారుకూడా. కాని పాక్ ప్రధాని కాశ్మీరును గురించి పరిశీలించి సలహా యివ్వవలసినదిగా పాక్ రాజ్యాంగ సభలోని వివిధ రాజకీయ పక్షాలనుకోరడం కేవలం అనుచితం. చౌకబారు ప్రజారంజకత్వంకోసం, వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాలకోసం కాశ్మీరు సమస్యను పాకిస్తాన్ రాజకీయవేత్తలు వుపయోగించుకొంటున్నంతకాలం కాశ్మీరు సమస్య సుహృద్భావపూర్వకంగా పరిష్కారంకావడం దుస్సాధ్యం.

* * *

## ప్రణాళికా వేత్తలకు చిక్కుసమస్యలు

ద్వితీయ పంచవర్ష ప్రణాళికను రచిస్తున్న ప్రణాళికా వేత్తలు, ప్రణాళికా వ్యయం మొత్తాల సేకరణలో చిక్కు సమస్యల నెదుర్కోవలసి వస్తున్నది. గ్రామాలకు ప్రాధమిక పునాదిగా ప్రణాళికను రచించాలన్నప్పుడు, రెండవ ప్రణాళిక మొత్తం 12,000 కోట్ల రూపాయలుదాటింది. జాతీయాభివృద్ధి సంఘంయొక్క స్థాయీ సంఘంలో గతవారం జరిగిన చర్చల ధోరణులు పరిశీస్తే రాష్ట్రాలకు కేంద్రానికి దృక్పథంలో విభేదాలున్నట్లు స్పష్టమైంది. కాని యీ విభేదాలు రాజ్యాంగ ప్రతిష్టంభనకు దారితీస్తాయని అభిప్రాయపడకూడదు. ఆయా రాష్ట్రాలలో మంత్రులు, కాంగ్రెసు నాయకులు పంచవర్ష ప్రణాళికను చూపించి తమ ప్రజలకు లేనిపోని ఆశలు కల్పించారు; ప్రాజెక్టులు, పరిశ్రమలు గురించి హామీలివ్వడంగూడా జరిగిపోయింది. కేంద్రప్రభుత్వానికేమో ప్రణాళికను అమలు చేయడానికి తగిన ఆర్థిక వసతులు లేవు. వున్న ఆర్థిక వనరులు 3300/- కోట్ల రూపాయలే. లేవన్యక్తిగత పలుకుబడినుపయోగించి మరొక వెయ్యికోట్ల రూపాయలు సమకూర్చుతానని కేంద్ర ఆర్థికశాఖామంత్రి చెప్పుచున్నాడు. ఇంకా వెయ్యికోట్ల రూపాయలైనా లేనిదే ప్రభుత్వం తలపెట్టిన ప్రణాళిక కార్యరూపం ధరించదు. ప్రణాళిక వేత్తలకిది గొప్ప చిక్కు సమస్య అయింది. సోషలిస్టు పద్ధతిసమాజం పేరుతో, ప్రణాళికలపేరుతో నాయకులు ప్రజలలో కల్పించినఆశలు నెరవేరే పరిస్థితులు కానరావడంలేదు. దీనివలన ప్రజలలో నైరాశ్యం, కలతలు కల్పువనిపిస్తున్నది.

## ప్రజాసోషలిస్టుపార్టీ విచ్ఛిత్తి

తిరువాన్కూరు–కొచ్చిన్‌లో ప్రజాసోషలిస్టుపార్టీ మంత్రివర్గం పోలీసుకాల్పులు జరిపించడంతో ప్రజాసోషలిస్టుపార్టీలో ఏర్పడిన అంతరంగిక సంక్షోభం, లోహియా ప్రభృతులపై ప్ర. సో. పార్టీ జాతీయకార్యవర్గం తీసుకొన్న క్రమశిక్షణాచర్యలతో పార్టీ రెండు వర్గాలు చీలిపోయేపరిస్థితులేర్పడినవి. దేశంలో ఢిల్లీ, బెంగాలు, ఆంధ్ర, తిరువాన్కూరు కొచ్చిన్, మైసూరు, మద్రాసు రాష్ట్రాలలో పార్టీనాయకత్వాన్ని అధిక్షేపించడం, వారు చీలిపోయి కేవలం సోషలిస్టుపార్టీగా వ్యవహరించుటకు యీ నెల మూడవవారంలో మద్రాసులో సమావేశం కానుండడం ఇది ప్ర. సో. పార్టీ విచ్ఛిన్నానికి దారితీసింది. లోహియా వెంట నూటికి 60 వంతులమంది పార్టీసభ్యులు వెలుపలకు వెళ్లవచ్చునని వూహిస్తున్నారు. లోహియా నాయకత్వాన ఏర్పడే క్రొత్త సోషలిస్టుపక్షం పటిష్టమైన రాజకీయ పక్షమౌతుందనిగాని, వారు విడిపోవడంవల్ల సోషలిస్టువుద్యమం బలపడుతుందనిగాని చెప్పజాలం.

ప్రజాసోషలిస్టుపార్టీ బలహీనంకావడంతో కాంగ్రెసుకు ప్రతిపక్షంగా వుండగలవేక ప్రజాసోష్యలిస్ట్ పార్టీ లేకుండాపోయింది. దేశంలో సోషలిస్టుపార్టీల సంఖ్య పెరగడంవల్ల సోషలిస్టు వుద్యమం విచ్ఛిత్తిని పొందే ప్రమాదంకలదు. డాక్టర్ లోహియా "ఇండియన్ బెవాన్"యే కాని బెవాన్‌కున్న దూరదృష్టి లోహియాకు లేదు. అంతః కలహాలవల్ల బ్రిటిష్ కార్మికపక్షం ఎట్లా బలహీనమై మితవాద కన్సర్వేటివ్‌పక్షం బలపడిందో మొన్నటి బ్రిటిష్ ఎన్నికల ఫలితాలే – దృష్టాంతరము. ఇండియన్ సోషలిస్టులు బ్రిటిష్ సోషలిస్టుల ఐక్యతాదర్శాన్ని అనుసరించలేకపోవడం శోచనీయం. ప్ర. సో. పార్టీ విచ్ఛిత్తి ప్రజాస్వామ్యవాదులందరినీ కలవరపెట్టుచున్నది. ఈ దురదృష్టకర సంఘటనవల్ల ఇండియాలో ప్రజాస్వామిక వుద్యమానికి తీరనినష్టం.

* * *

## వరదల భీభత్సం

హిమాలయాలనుండి ప్రవహించే గంగా,

—కొరవ 8-వ పేజీలో

## ప్రకృతిని జయించిన మానవ విజ్ఞానం

మానవవిజ్ఞానం పోనుపోను విశ్వామిత్ర సృష్టివలె, వేరొక లోకాన్ని సృష్టించేంత శక్తివంతమౌతున్నది. చంద్రుడులాగా భూమిచుట్టూతిరిగే వుపగ్రహాలను సృష్టించి వదులుటకు అమెరికా విజ్ఞానవేత్తలు నిర్ణయించారు. ఫుట్‌బాల్ ప్రమాణంలో గంటకు 18 వేల మైళ్ల వేగంతో పయనిస్తవట యీ వుపగ్రహాలు. ప్రపంచాన్ని గంటన్నరకొకసారి యివి చుట్టగలవట. చంద్రలోకాన్ని భూలోకానికి సన్నిహితంజేసే ప్రయత్నం యీ వుపగ్రహాల విజయం మీద ఆధారపడి వుండవచ్చు.

ప్రకృతి ననుసరించవచ్చుగాని, దానికి సహజగుణాలు కలుగజేయడం సాధ్యమా?

# జోడు 'హరిశ్చంద్ర'లు ★ ★ ★

# ఎందుకు యీ పోటాపోటీలు?

### జోడు "హరిశ్చంద్రులు"

లక్ష్మీరాజ్యం చంద్రమతిగా – తీయబడుతూవున్న హరిశ్చంద్రచిత్రం ప్రస్తుతం షూటింగ్‌లోవుంది. సి. హెచ్. నారాయణరావుని హరిశ్చంద్రుడిగా నటించమని అడిగినట్లూ – డబ్బువిషయంలో ఒప్పందం కుదరనట్లూ – అందుచేత విశ్వామిత్రుడి వేషానికి నిశ్చయించుకున్న యస్. వి. రంగారావుచేతనే హరిశ్చంద్రుడివేషం వేయించబోతున్నట్లూ – తెలుస్తోంది. అసలీ చిత్రంలో హరిశ్చంద్రుడుగా యన్. టి. రామారావు నటించవలసివుంది. పోటీచిత్రాలలో నటించడం ఇష్టంలేని కారణంవల్ల – రామారావు ఈ వేషాన్ని నిర్వహించడానికి ఒప్పుకోలేదట. ఈ చిత్రం వాణీ అండ్ జంపన ప్రొడక్షన్స్ నిర్మాణంలో తయారవుతూంది. వాణీ అంటే ఎడిటర్ మాణిక్యంసంస్థ. వీరినుంచి విడిపోయిన జి. వరలక్ష్మికూడా హరిశ్చంద్ర ప్రయత్నంలోనే వుంది. నాగయ్య వెయ్యవలసిన వేషానికి యం. జి. రామచంద్రన్ని బుక్ చేసుకున్నట్లు తెలుస్తోంది. తక్కువ డబ్బుకి నాగయ్య నటించడానికి ఒప్పుకోకపోవడమే ఈమార్పుకి ముఖ్యకారణం. ఒక నక్షత్రకుడు రేలంగి. మరో నక్షత్రకుడు దమ్మయ్య... ఎందుకో ఈకాంపిటీషన్? పోటీలుపడ్డ కాలనాగమ్మల గతి ఏమైందో? లక్ష్మమ్మలగతి ఏమైందో? నిర్మా-

### చిత్రజగత్

వల్లూర్

తలు పట్టుదలలకి పోకుండా కళ్లుతెరచి ముందుగతిని యోచించి– సవ్యంగా వ్యవహరించడం అవసరం. ఇప్పటికీ మించిపోలేదు.

### అమరగానసిద్ధి

శ్రీమతి టంగుటూరు సూర్యకుమారి సోదరులు శ్రీ రామమోహన్ నిర్మించదలచిన చిత్రానికి "అమరగానసిద్ధి"అని నామకరణం చేశారట. ఈ చిత్రానికి సంగీత సాహిత్యాలు రామమోహన్ గారే నిర్వహిస్తారట. ఈయన 'ఏ దేశమునకు పోదాం'అనేపాటను 1939-లో రికార్డిచ్చినప్పటినుండి సంగీత క్షేత్రంలో సుపరిచితులు.

ఈ చిత్ర దర్శకులుగా, ప్రస్తుతం ఒక సింహళభాష - మరొక తమిళభాషా చిత్రాలకు డైరెక్టుచేస్తున్న శ్రీ ఆర్. పంజీవిగారలు. 'ఓ చరంగా!' అనే రికార్డిచ్చి పేరుపొందిన శ్రీ వింజమూరు సత్యనారాయణగారుగూడా యీ చిత్రంలో పాల్గొంటున్నారు. మాటలు మధుమూర్తి కూరుస్తున్నాడు. త్వరలోనే యిది సెట్సుమీదకు పోబోతూంది.

### పరాశక్తి

"హృదయాన్ని కదిలే సన్నివేశాలతో, సరసము, సందర్భోచితము, శక్తియుతము అయిన సంభాషణలతో, లలిత మధురమైన సంగీతంతో" తమిళదేశంలో విజయయాత్ర చేసిన 'పరాశక్తి' తెలుగులో నిర్మించబడి, యీ నెలలో విడుదలకానున్నది. పేరుపొందిన తమిళనటుడు శివాజి గణేశన్ – శ్రీరంజని ప్రధానభూమికలు నిర్వహించారు. సముద్రాల, పద్మరాజుగారలు పాటలు-మాటలు వ్రాశారు. ఆంధ్ర సినీప్రేక్షకులకు యీ చిత్రం ఒక నూతనానుభవాన్ని కూర్చగలదు.

### మళ్ళీ వెంకటేశ్వరమహాత్మ్యం

రాగిణీఫిలిమ్స్‌వారు "వెంకటేశ్వర మహాత్మ్యం" చిత్రాన్ని నిర్మించబోతున్నారు. ఆచార్య ఆత్రేయ రచనలో పి. పుల్లయ్య దర్శకత్వంలో రాబోతున్న చిత్రంఇది. నైతికంగా పతనమైపోయిన నేటి సమాజాన్ని సరిదిద్దడానికి–ప్రేమ, త్యాగం అవసరం అని ప్రబోధించే సందేశాన్నందిస్తుందీ వెంకటేశ్వర మహాత్మ్యం. పేపరువర్కు జరుగుతోంది.

### 26 న కన్యాశుల్కం విడుదల

వినోదావారి "కన్యాశుల్కం" చిత్రం నిర్మాణపు ఆఖరిదశలోవుంది. ఈ 26 తేదిన

—కొరవ 9 వ పేజీలో,

# కూరగాయల మార్కెట్లో అబందర స్థితి!

## లైబ్రరీ అథారిటీ సమావేశం

## సలహాలు
వి. స. రెడ్డి

## స్లాటర్ హౌస్ పేట మార్కెట్

## కూరగాయల మార్కెట్లు

## ట్రంకురోడ్డు బాటసారులు

## ఏనుగు పట్టాభిరెడ్డి

## వంగప్పకాకమాట

## పొదలకూరు కమ్యూ నిష్టులకు శిక్ష

## రాష్ట్ర ప్రభుత్వ ఋణం

## శ్రమదాన శిక్షణ

## ఆంధ్రజ్యోతిష విద్వన్మహాసభ

## నెల్లూరు ముచ్చట్లు
[విమర్శకుడు]

## బుజ్జమ్మ దానం

## సివిల్ లిబర్టీస్

# 'సివిక్ సెన్సు' లేని ట్రంకురోడ్డు బాటసారులు!

## గాంధీనగర్

# ప్రభుత్వ ఋణంలో నెల్లూరు కోటా 20 లక్షలు

## కాలేజీ యూనియన్ ఎన్నికలు

## అధికారవర్గము

# కాలేజీయూనియన్ ఎలక్షన్

## అవీ - ఇవీ

## •••• పెండ్లికట్నాలు ••••
రామలింగం రు 2

7.7.55

గోళ్ళమూడి వెంకట్రామిరెడ్డి రు 6 లు

నెల్లూరు వెంకటప్పనాయుడు

## నెల్లూరు బజారు

| | | |
|---|---|---|
| [illegible] | [illegible] | 225-0-0 |
| [illegible] 24 | ,, | 240-0-0 |
| [illegible] 67 [illegible] | | 30.0.0 |

### బంగారు - వెండి

| | |
|---|---|
| [illegible] | 61-4-0 |
| [illegible] | 58-0-0 |
| [illegible] | 1-10-0 |

## నీటి మట్టం

| | | |
|---|---|---|
| [illegible] | 17.0 | [illegible] |
| [illegible] | 14.5 | ,, |
| [illegible] | 4.1 | ,, |

## హాజీ కృషికార్ లోక్‌పార్టీ సభ్యులకు హెచ్చరిక

1.8.55

# జయావహంగా జరిగిన చెముడుగుంట శ్రమదానం

## రాపూరు తాలూకాలో ... అణుశక్తి పదార్థాలు

## నెల్లూరు సెషన్సు కోర్టులో

S. C. No. 238 of 1955

## నపుంసక తైలం

అంగవరములు బలహీనత చెంది, చిన్న తనంతో తిరిగి యథాప్రకారంతోయి పూర్తి సౌఖ్యమనుభవించుటకు 30 సం॥ ప్రఖ్యాతి గలది. 1 సీసా రు. 10/- వి. పి. 1-4-0 కావలసినవారు 1-4-0 పంపేది. ఇందులో స్పెషల్ రకం అర్జెంటుగుణంకు రూ. 25/-

డాక్టర్ రత్నం సన్సు (Z. N.)
మలక్‌పేట బిల్డింగ్స్ - హైదరాబాద్-2.


### ప్రొద్దుటూరు డి॥ ము॥ కోర్టులో
1955 సం॥రం అసలు నెం 59 రు

నారాయణ పెద్దలక్ష్మయ్య అందు సర్ ఖాం —వాది.

చిన్న కాశింసాబుగారి హాజిరంతుల్లా —ప్రతివాది.

వాది ప్రతివాదిపైన లావాదేవి లెఖ్ఖపైన రు. 1224/- లకు దావాను దాఖలు చేసినాడు. సదరు దావాను పై కోర్టువారు 24-8-1955 తేదికి వాయిదా వేసినారు. ప్రతివాదికి ఆక్షేపణలు వున్నయెడల పై తేదీ పగలు 10 గం॥కు పై కోర్టుయెదుట హాజరై తెలుపుకోవలెను.

—టి. శ్రీరాములు శెట్టి – ప్లీడరు.

### బాపట్ల సబ్ కోర్టులో
S. C. 130 of 54. E. P, 31 of 55,

వెలగా నాగయ్య ... —వాది.
వట్టికూటి వెంకయ్య —ప్రతివాది.

యీ నెంబరులో ప్రతివాదికి సేలం నోటీసు జారి కానందున సబ్‌ట్యూటు సర్వీసు ద్వారా పబ్లికేషన్ చేయించమని 16-8-55 తేదికి వాయిదా వేసియున్నారు. గనుక సదరు తేదిన పగలు 11 గం॥కు పై కోర్టువారియెదుట హాజరై ఆక్షేపణలు తెల్పుకోవలెను.

—కర్లపూడి వెంకటేశ్వర్లుచౌదరి, వాది అడ్వొకేట్.


స్థాపితము 1920 సంవత్సరము
కుష్టు బొల్లి
సమస్త చర్మ వ్యాధులకు గ్యారంటీ చికిత్స
కేటలాగు. సలహా-ఉచితము
రెడ్డి అండ్ కో. (రిజిష్టర్డు)
H.O: గోపాలపురం — తూర్పుగోదావరిజిల్లా
బ్రాంచి: కాపు వీధి - నెల్లూరు.


### నెల్లూరు డి॥ మునసబ్ కోర్టులో
S. C. S. 319 of 54. E. P. 112 of 55.

మెట్టుకూరు చినమస్తాన్ రెడ్డి—వాది-(D. H.)
మునమాల రామిరెడ్డి —ప్రతివాది-(J- D.)

ఈ నెంబరున డిక్రీబాకీన్ని రాబట్టుకొనుటకు గాను ప్రతివాది తాలూకు షెడ్యూలుదాఖలా ఆస్తిని జప్తిచేయించినందుకు యీ కోర్టువారి వల్ల 22—8—1955 తేదికి యీలమునకు వాయిదా వేయబడియున్నది.

—: ఆస్తి షెడ్యూలు :—

నెల్లూరు డి॥ రి॥ యిలాకా ఆత్మకూరు సబ్ రిజిస్టరులో చేరిన ఆత్మకూరు తాలూకా తెలుగురాయపురం గ్రామంలో సర్వె నె 355 యు 4—8 ట్లలో సమిష్టిన యు 1—30 ట్లు మాగాణి భూమికి హద్దులు:- [తూ] అల్లంపాటి పాపయ్యభూమి [ద] పంటకాల్వ [ప] రాపూరు కొండయ్య వగైరాల భూమి [ఉ] కోట పాపరెడ్డిభూమి. యీ హద్దులలోని పై సమారు మాగాణి యు 1—30 ట్లు.

సర్కారుపాట రూ. 400/- లు.

—పి. వి. నరసింహారావు,
వాది-(D.H.) అడ్వకేట్.

## ~ మన దేశం ~
( 5 పేజీ తరువ )

రపతీ, కోసీ, బ్రహ్మపుత్రా వగయిరా నదులన్నీ వరదలతో పొంగి ప్రవహించి, ఉత్తర ప్రదేశ్, బీహార్, బెంగాల్, అస్సాం రాష్ట్రాల ప్రజానీకాన్ని ముంచెత్తివేసి, దాదాపు 15 లక్షలమంది నివశించే ప్రాంతాలు వరదలపాలయ్యాయి. 3 వేల గ్రామాలకు పైగా దెబ్బతిన్నాయి. కోటాది యిళ్లు కూలిపోయాయి. పశునష్టం, పంటనష్టం అంతులేకుండా జరిగింది. అన్నిటికంటె ఘోరం అస్సాం పరిస్థితి. బ్రహ్మపుత్రానది వరదల వల్ల అస్సాం మిగతా దేశంతో సంబంధం లేకుండా తెగిపోయింది. డిబ్రుగర్ పట్టణం అయిదురోజులు గజంలోతు నీట మునిగిపోయింది. ఒక్క అస్సాంలోనే కోటి రూపాయల నష్టం ఏర్పడిందంటే, వరదల బీభత్సం యొక్క తీవ్రతను తెలిసికోవచ్చు. 1953 లో కూడ నష్టం అపారం. ఏటేటా అపారనష్టాలకు ప్రజానీకాన్ని గురిచేస్తున్న యీ వరదలను అరికట్టాలని బ్రిటిష్‌ప్రభుత్వం హయాం నుంచి వరదల నిరోధకచర్యల ప్రతిపాదనలు జరుగుతున్నాయేగాని, అవి ఎప్పుడూ అమలు జరిగినట్లు కనుపించదు. అత్యవసర చర్యలుగా కొన్ని కట్టలను పోసివుంటే యీ ప్రమాదం చాలావరకు తగ్గివుండేది. బ్రహ్మపుత్రా కోసీ నదులు ప్రతియేటా కలిగిస్తున్న వరదల బీభత్సాన్నుండి ప్రజలను రక్షించుటకు తక్షణ చర్యలను తీసుకోవడం ప్రభుత్వ కనీసధర్మం.

* * *

### హిందూవారసత్వం

గతవారం సమావేశమైన పార్లమెంటులో ప్రప్రథమంగా హిందూవారసత్వబిల్లు చర్చించబడి, సెప్టెంబరు 9 తేదిలోగా తిరుగా పార్లమెంటుకు రిపోర్టు చేయాలని కోరబడి సెలక్టు కమిటీకి పంపబడింది. హిందూ న్యాయశాస్త్ర స్మృతికి సంబంధించి ఇది మూడవ బిల్లు. ఇంతకుపూర్వం వివాహం, విడాకులకు సంబంధించి రెండు బిల్లులు శాసన రూపం ధరించాయి. హిందూ ధర్మశాస్త్ర క్రోడీకరణలో యీ బిల్లు విప్లవాత్మకమని చెప్పకతప్పదు. ఇప్పుడున్నట్లుగా అయితే దాయభాగపద్ధతి మేరకే యీ బిల్లు వర్తిస్తుంది. ఈ బిల్లు ప్రకారం తండ్రి స్వార్జిత ఆస్తిలో కొడుకుకు సక్రమించేభాగంలో కూతురుకు అర్ధభాగం సక్రమించగలదు. లోకసభ చర్చలలో సమిష్టికుటుంబ ఆస్తులలోకూడా కూతురుకు వాటా యివ్వాలని చాలమంది సభ్యులు గట్టిగా వాదించారు. దీనివల్ల జాయింటు కుటుంబం విచ్ఛిన్నం కాగలదు. ఏ మరణశాసనం వ్రాయకుండా చనిపోయిన సమిష్టికుటుంబ సభ్యుని మైనరుసంతతి (బాలబాలికలతోసహా) ప్రయోజనాలకు యీ బిల్లు నష్టంచేకూర్చుతూంది. జాయింటు కుటుంబ ఆస్తిలో తన యిష్టప్రకారం విల్ వ్రాయడానికిగల తండ్రి స్వేచ్ఛనుయీ బిల్లుఅరికట్టుతూవుంది. మితాక్షరపద్ధతి వారసత్వానికి యీ బిల్లుతో అంత్యదినాలేనని చెప్పాలి. కాని యీ బిల్లువల్ల కలిగే మేళ్లుకూడ వున్నాయి. దీనివలన అల్లుండ్రకిచ్చే కట్నాలబాధ చాలవరకు తగ్గిపోగలదు. హిందూ జీవనపథంలో స్త్రీ పురుషులమధ్య కొంతకు కొంత సమానత్వం కలిగించుటకు ఈ బిల్లు దోహదం కలిగిస్తున్నది.

* * *

### దశాంశపద్ధతి ద్రవ్యమానం

పాత పద్ధతి ద్రవ్యమానం స్థానంలో కొత్త నాణెముల చలామణీని పార్లమెంటు ఆమోదించడం ముదావహమైన విషయం. దశాంశ పద్ధతిన ద్రవ్యమానంలో ప్రవేశపెట్టినందుకు ఇండియా ప్రభుత్వాన్ని అభినందించవలసివుంది. దశాంశ పద్ధతి వలె దేశములో నేడు అమలులోవున్న ద్రవ్యమాన పద్ధతి అంత చక్కగా ఉపకరించదు. ఇది విజాతీయమైనదని పాత పద్ధతిని పట్టుకొని ప్రాకులాడడం తగదు. సౌలభ్యం దృష్ట్యా, దేశావసరాల దృష్ట్యా దశాంశ పద్ధతి ద్రవ్యమానం అత్యావసరం. ఆధునిక ప్రపంచంలో దశాంశ పద్ధతినే అనేక దేశాలు వుత్తమమైన విధానంగా భావించి అనుసరిస్తున్నారు. దేశములో నిత్యం వాడుకలోవున్న రూపాయి, పైసా తదితర నాణెములను ఇకముందుకూడా వాడుకలో వుంచుతున్నందువల్ల ప్రజలు తికమకపడవలసిన పరిస్థితి కలగదు. కొత్త నాణెముల ప్రవేశ సంధికాలంలో ప్రజలు మోసగించబడకుండుటకు ప్రభుత్వం చర్యతీసికోవలసియుంటుంది. ముందు ద్రవ్యమానంలో దశాంశపద్ధతిని అమలుజరిపి, తర్వాత తూకాలకు కొలతలకు మెట్రిక్ పద్ధతిని వర్తింపజేసి మొత్తం దేశానికి ఒకే ప్రమాణాన్ని ప్రవేశపెట్టడం అవసరం.

* * *


## ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్
హెడ్డాఫీసు—మచిలీపట్టణము
సేవింగ్సు బ్యాంకు ఎక్కౌంటు

(1) రు. 10 లు, ఆ పై మొత్తములతో సేవింగ్సు బ్యాంకు ఎక్కౌంటు ప్రారంభింపవచ్చును.
(2) వారమునకు రు 500 ల వరకు సొమ్ము అక్కౌంటులో నుండి తీసుకొనవచ్చును. చెక్కు ద్వారా సొమ్ము తీసికొనుట ఒక ప్రత్యేక సౌకర్యము.
(3) సంవత్సరమునకు రు. 100-కి రు. 2½ చొప్పున నెలవారీ కనీసపు మొత్తములపై రు. 15,000/- ల వరకు వడ్డీ యివ్వబడును.

ఏలేశ్వరపు రామచంద్రమూర్తి,
ఎం. ఏ., సి. ఎ. ఐ. ఐ. బి.,
జనరల్ మేనేజరు.


### గూడూరు డి॥ మునసబ్ కోర్టులో
O. S. No. 703 of 41. N. D. M C
E P. No. 48 of 54.

(1) ఆలం వెంకటసుబ్బయ్య (died) (2) ఆలం సుబ్బమ్మ (L. R) —డిక్రీహోల్డరు.
(1) పిడూరు రుక్మిణమ్మ (2) శాపూరు వెంకట సుబ్బమ్మ (3) గనేడి పెంచలయ్య
—జడ్జిమెంటు డెటర్లు.

పై నెంబరు దావాలో యిదివరలో కోర్టువారి వుత్తర్వు ప్రకారము జప్తి కాబడిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని డిక్రి మొత్తం ఖర్చులతోటి రాబట్టుటకు కోర్టువారు 12-9-1955 తేదిన పగలు 11 గం॥కు ఏలం వేస్తారని ఇందు మూలకముగా ప్రచురపరచడమైనది.

షెడ్యూలు:- యీ నెంబరులో 1-వ రెస్పాండెంటు తా॥ జప్తి ఆస్థివివరము: నెల్లూరు జిల్లా రాపూరు సబ్‌రిజిస్ట్రేషన్‌లో చేరిన రాపూరు తా॥ పాలిచెర్లపాడు గ్రామంలో 1-వ రెస్పాండెంటు హక్కు అనుభవంగల నె 284 యినాం పట్టాదాఖలా మాగాణి సర్వే నె 113 య 3-34 ట్లలో [ద],తట్టు య 0-83½ ట్లు శిస్తు రూ. 6-9-6 లకు హద్దులు:- [తూ] వల్లూరు కొండయ్యభూమి [ద] చెక్కల సుబ్బయ్యభూమి [ప] పిడూరు గోపాలయ్యభూమి [వు] ఆలం వెంకటసుబ్బయ్య తాలూకు యీ నెంబరులోని భూమి. యీ హద్దులలో య 0-83½ ట్లు మాగాణిభూమిన్ని యిందుకు సంబంధించిన సమస్త హక్కులు.

--Upset Price Rs 1400/-

—యస్. సుబ్రహ్మణ్యఅయ్యర్,
డిక్రీహోల్డరు ప్లీడరు.

### జీతాల విధానం

ఎక్కువజీతాలు, తక్కువ జీతాలమధ్యగల తారతమ్యాన్ని సాధ్యమైనంతగా తగ్గించే లక్ష్యంతో దేశంలోని జీతాలవిధానాన్ని విచారించుటకు పే కమిషనును నియమించాలని కోరుతూ కాంగ్రెసుపక్ష పార్లమెంటు సభ్యుడు డి.సి. శర్మ తెచ్చిన అనధికార తీర్మానం పార్లమెంటులో చర్చకురావడం ముదావహమైనవిషయం. రాజకీయ దృష్ట్యా ఆర్థికదృష్ట్యా-ఏదృక్పథంతో చూచినా ప్రస్తుత జీతాల విధానాన్ని మార్పుచేయడం అత్యంతావశ్యకం. ఇండియాలో సోషలిజంవైపు సమాజాభివృద్ధి జరగాలన్నా జీతాల విధానంలో మార్పుఅవసరం. దేశావసరాలదృష్ట్యా, పబ్లిక్ ప్రైవేటు రంగాలన్నిటిలోను జీతాలవిధానం రేషనలైజేషన్ జరగాల్సివుంది. తదితీర్మానం, రాజ్యాంగంయొక్క డైరెక్టివ్ ప్రిన్సిపుల్సుకు అనుగుణ్యంగాను, ఆవడికాంగ్రెసు తీర్మానాలకనుగుణ్యంగావుందని తీర్మాన ప్రతిపాదకులు శ్రీ శర్మ తెలిపే వాదంకూడ సముచితంగావుంది. 'పెద్ద సివిల్ వుద్యోగికి, 'చిన్న గుమస్తాకు ఏనుగకు ఎలుకకున్నంతగా జీతాల హెచ్చుతగ్గులున్నాయి. చిన్న వుద్యోగుల జీతాల లెవల్‌ను పెంచనిదే సోషలిస్టు సమాజాన్ని గురించే చేయబడే వుపన్యాసాలన్నీ ధర్మోపన్యాసాలుగానేవుంటాయి, కనిష్టజీతం, గరిష్ట జీతాలగురించి ప్రభుత్వం ఖచ్చితమైన విధానం అవలంబించడం అవసరం.

రెండవ పే కమిషన్ నియామకం అవసరంకూడా. జీవిత పరిమాణం 160–175 పాయింట్ల మధ్య వున్నపుడు మొదటి పే కమిషన్ నియమించబడింది. నేడు జీవిత ప్రమాణం 354.7 పాయింట్లకు పెరిగింది. కావున రెండవ పే కమిషన్ నియామకం అవసరమెంతో కలదు.

* * *

### విశాలాంధ్రపై వూహాగానాలు

సెప్టెంబరు నెలాఖరుకు ఫజుల్ ఆలీ కమిషన్ నివేదిక వెలువడనున్న సమయంలో విశాలాంధ్రపై ఎన్నో వూహాగానాలు ప్రారంభమయ్యాయి. విశాలాంధ్ర నిర్ణయాధికారం తెలంగాణా శాసనసభ్యులకు వదలిపెట్టమని ఫజుల్ ఆలీకమిషన్ సూచించవచ్చునని ఒక వూహాగానం బయలుదేరింది. ఇంతకన్న శోచనీయమైన విషయం వేరొకటి వుండబోదు. ప్రత్యేక తెలంగాణారాష్ట్రం కావాలని మంత్రి చెన్నారెడ్డివర్గం మొదటనుంచీ ఆందోళన చేస్తున్నారు. శాసనసభలో యీ వర్గానిదే పైచేయి. విశాలాంధ్ర సమస్య శాసనసభకు వదిలిపెడితే వారు విశాలాంధ్రను కోరుతారనుకోవడం పొరపాటే కాగలదు. ఈ వార్తలనుబట్టిచూస్తే విశాలాంధ్ర నిర్మాణావకాశాలు సన్నగిల్లాయని తెలుస్తున్నది. ప్రత్యేక తెలంగాణా కావాలని కోరేవారు అధికారంలో వున్నవారు, కొందరు స్వార్థపరులుమాత్రమే. "ఫజులాలీసంఘం విశాలాంధ్రకు అనుకూలంగా సిఫార్సు చేసినా, రెండు తెలుగు రాష్ట్రాలకు సిఫార్సుచేసినా విశాలాంధ్ర నిర్మాణమే మన లక్ష్యం" అని, హైదరాబాదులో అధిక సంఖ్యాకులు విశాలాంధ్రకు సుముఖులని, విశాలాంధ్ర మహాసభ కార్యదర్శి శ్రీ పుల్లారెడ్డి వెలువరించిన అభిప్రాయాలు, కారుచీకటిలో కాంతిరేఖలుగా వున్నాయి. ఊహాగానాలపై ఆధారపడి ఆందోళనలకుగడంగడం అంత సమంజసం కాదు. ఫజుల్ ఆలీ కమిషన్ సిఫారసులకు వేచిచూడడమే సముచితంకాగలదు.

# సుడిగుండం

(3 వ పేజీ కొరవ)

## మలయా ఎన్నికలు

మలయాలో జరిగిన ఎలక్షన్లలో, యునై టెడ్ మలయా నేషనల్ ఆర్గనైజేషన్, మలయా చైనా అసోసియేషన్, మలయా ఇండియన్ కాంగ్రెసు కలసిన ప్రతిపక్ష సంఘటన గొప్ప విజయం సాధించింది. మలయా శాసనసభలో 52 మంది ఎన్నికైనారు, 46 మంది నామినేటెడ్ సభ్యులు. ప్రతిపక్ష ఐక్యసంఘటన 52 స్థానాల్లో 51 స్థానాలను గెలుచుకొంది. దీనితో గత ఏడాది బ్రిటిష్ గయానాలో ఏర్పడిన పరిస్థితే నేడు మలయాలో కూడ సంభవించింది. నామినేటెడ్ సభ్యులద్వారా బ్రిటన్ తన వలస రాజ్యాధికారాన్ని నిలబెట్టుకోలేదు. ఎన్నికైన సభ్యులనుండే ఐక్యసంఘటనతరఫున టెంకు అబ్దుల్ రహిమాన్ ప్రభుత్వాన్నేర్పరచనున్నారని తెలుస్తున్నది. కాని వీటిలో అధికారం బ్రిటిష్ హై కమీషనరు దే; దేశరక్షణ, శాంతి భద్రతల అధికారాలన్నీ ఆయనవే. ప్రతిపక్ష సంఘటన, అన్ని రాజకీయ పక్షాలన్నీ దేశానికి స్వాతంత్ర్యం కావాలనికోరాయి. మలయన్, చైనీస్, ఇండియన్ జాతుల పరస్పర సహకారం పైనే మలయా భవిష్యత్తు ఆధారపడివుంది. ఈ మూడుజాతులమధ్య వైమనస్యాన్ని కలిగించుటకుగా మలయన్లకే నాటికి తొంబయివంతులు ఓటింగు హక్కునిచ్చి, చైనీయులు, ఇండియన్లకు న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించలేదు. కాని యీ మూడుజాతులు వలసరాజ్యాధిపతుల కుట్రలబారినుండి జాగ్రత్తవహించాల్సి వుంది. అబ్దుల్ రహిమాన్ ప్రభుత్వం కమ్యూనిస్టులకు వ్యతిరేకమైనదే. అలాంటప్పుడు మలయాలో ప్రజాస్వామ్యం సుస్థిరమౌటకు బ్రిటిష్‌వారు అడ్డంకులేర్పరచకుండడం విజ్ఞత యనిపించుకుంటుంది. రబ్బరు, తగరంగనుల ఆస్తుల స్వప్రయోజనాల రక్షణకోసం మలయా జాతీయవాదులను దూరంచేసికుంటే మలయా రాజకీయాలు తీవ్రరూపం ధరిస్తాయి. బ్రిటిష్ పాలకులు ప్రపంచంముందు అప్రతిష్ట పాలవ్వాల్సి వస్తుంది. బ్రిటిష్ రాజనీతికి మలయా మరొక తీవ్రపరీక్షగా పరిణమించింది.

◆ ◆ ◆

## దూరప్రాచ్య పరిస్థితి

జెనీవా సమావేశం ముందుముందు అంతర్జాతీయ సమస్యల పరిష్కారానికి మార్గము ఏర్పరచిందేగాని యే సమస్యకు పరిష్కారము సూచించలేదు. యూరపులో వెంటనే యుద్ధానికి దారితీసే పరిస్థితులు లేవు. యుద్ధానికి సమాయత్తచర్యలే అక్కడ ప్రధానంగా కనుపిస్తున్నాయి. కాని దూరప్రాచ్యపరిస్థితి చాల ప్రమాదకరంగావుంది. ఫార్మోజాలో యుద్ధ వాతావరణము పూర్తిగా తొలగిపోలేదు. కొరియా యుద్ధవిరమణ సుస్థిర పునాదులపై లేదు. చైనాను శత్రుదేశంగానే అమెరికా చేటికి పరిగణిస్తున్నది. ఇండోచైనాలో యుద్ధ విరమణ ఒడంబడికను భగ్నంచేయడానికి బెదిరింపులు, కుట్రలు ఇంకా కొనసాగుతూనే వున్నాయి. దూరప్రాచ్యంలో యీ వుద్రిక్త పరిస్థితినిగురించి సత్వర చర్యలు తీసుకోకపోతే యుద్ధజ్వాలలు ప్రజ్వరిల్లకమానవు. అన్ని ఆసియారాజ్యాలు, అగ్రరాజ్యాలుకలసి దూరప్రాచ్యదేశాల సమావేశాన్ని జరపాల్సిన అవసరం ఎంతేనికలదు. దూరప్రాచ్యంలో శాంతిని నెలకొల్పేందుకు, యూరపు రక్షణా సంధవలె, పసిఫిక్ ఆసియారాజ్యాలు అమెరికా కలసి సమష్టి రక్షణసంధి చేసుకోవాలని శ్రీ. ఎన్లై చేసిన ప్రతిపాదన దూరప్రాచ్యములో శాంతికి దోహదం కలిగించగలదని భావిస్తే అగ్రరాజ్యాలు దానిని పరిశీలించుటకు వెనుకాడగూడదు. దూరప్రాచ్యసమస్యల పరిష్కారానికి జెనీవా సుహృద్భావ వాతావరణము అత్యంతావశ్యకమై వుంది.

---

# రైస్‌మిల్లుఓనర్లవ్యతిరేకత

( 3 వ పేజీ కొరవ )

దంలోనే పతనమవుతున్న ప్రభుత్వానికి, ఇది మోయలేని భారం కాగలదని నివేదికలో వివరించబడింది. రైస్‌మిల్లులపై విధింప తలపెట్టిన సెస్సు, రైస్‌మిల్లు యజమానిమీద గాక, వ్యవసాయదారుమీద పడుతుందని, దానిదామాషా ధాన్యం ధరలో తగ్గించబడుతుందని, ధాన్యం ధరలు పడిపోతున్న యీ సమయంలో యీ విధంగాకూడా ధరతగ్గడం వ్యవసాయదారును నిరుత్సాహపరుస్తుందని, కావున ఆతను వ్యాపార పంటలకు మరలవచ్చునని, దానివల్ల ధాన్యోత్పత్తి కుంటుపడగలదని నివేదికలో స్పష్టపరచబడింది. దంపుడుబియ్యంలో మిల్లుబియ్యం కలిపి దగాచేసే అవకాశంకూడా ఎక్కువగా వుంటుందని హెచ్చరించబడింది. దేశశ్రేయస్సు దృష్ట్యా, రైసుమిల్లు పరిశ్రమ క్షేమదృష్ట్యా, **రైసుమిల్లింగు పరిశ్రమను తుద ముట్టించే ఆలోచనను విరమించుకొని, 25 సంవత్సరాలలో క్రమంగా దంపుడు బియ్యం పరిశ్రమను అభివృద్ధిపరచడం యుక్తమని**, గుడ్డల మిల్లులు—చేనేత పరిశ్రమల వలెనే, రైసుమిల్లింగు, దంపుడు బియ్యం పరిశ్రమలు ఒకదానికొకటి పోటీలేకుండా సహజీవనం నెరపగలవని నివేదికలో సూచింపబడింది.

—మా. వి.

---

# చిత్రజగత్

( 5 వ పేజీ కొరవ)

విడుదల కాబోతూన్న ఈ చిత్రంలో సి. యస్. ఆర్, యన్. టి. రామారావు, అద్దాల, గుమ్మడి వెంకటేశ్వరరావు, గోవిందరాజుల, సుధాకర్, బి. యన్. ఆర్, జానకి, సావిత్రి, సూర్యకాంతం, మొదలైనవాళ్లు నటించారు. ఇందులో వున్నపాటలు ప్రసిద్ధి పొందినవారి రచనలు. అంతేకాదు. బహుళ ప్రచారంలో ఉన్నవికూడా. గురజాడ వాల్మీకి రచించిన "పుత్తడిబొమ్మా పూర్ణిమా" పాటని మ్యూజిక్ డైరెక్టర్ ఘంటసాల పాడేను. ఈ పాట వింటే, గుండె కరగని తెలుగు పడుచు వుండదంటే నమ్మండి. ఈ పాటని బొంబాయిలో గేవాకలర్‌లో నిర్మిద్దామన్న సంకల్పం వీరికివుంది. ఇందుకోసం వెయ్యబడిన "సెట్" డిజైనుకూడా బహుముచ్చటగావుంది. వీరసంకల్పం వికల్పం కాకుంటే—ఈ చిత్రంలోని ఈ గేయ కథానిక అపురూపంగా తయారుకావచ్చు. కీ|| శే|| బసవరాజు అప్పారావు "నాగుల చవితి", శ్రీరంగం శ్రీనివాసరావు "ఆనందం అర్ణవమైతే" మొదలైన ప్రసిద్ధ రచనలేకాక సదాశివబ్రహ్మం, సముద్రాల, కృష్ణశాస్త్రిల గేయాలుకూడా వున్నాయి. ఘంటసాల మ్యూజిక్, పసుమర్తి నృత్యాలు సదాశివబ్రహ్మం స్క్రీన్‌ప్లే, పి. పుల్లయ్య డైరెక్షన్. భగ్నమై పోయిన పాత యూనిట్‌ని వదలి, కొత్తవాళ్లను కూడదీసుకొన్న డి.యల్. సామర్థ్యాన్ని ప్రశంసించకుండా వుండలేకపోతున్నాను. పరిస్థితులు అనుకూలిస్తే, ఈ చిత్రం నాలుగురాళ్లు సంపాదిస్తే, బ్రతికి బాగుంటే—"వీరేశలింగం" గారి జీవితాన్ని తెరకెక్కించాలని ఆశిస్తున్నాను" అంటున్నాడు డి. యల్. వీరి "కన్యాశుల్కం" ఎలా వుందో ఈ నెల వసం చూడొచ్చు.

### ఇది చింతామణా? సుబ్బిశెట్టా?

"భరణీ"వారి "చింతామణి" - నాటకంలోవుంది. యన్. టి. రామారావు బిల్వమంగళుడుగా, రాధగా జమునా నటిస్తున్నారు. భవానీశంకరుడుగా యస్.వి.రంగారావు, చింతామణిగా భానుమతీ నటిస్తున్నారు. ఇందులో అద్దాల నారాయణరావు దామోదరుడుగా నటిస్తున్నాడు. డాక్టర్ వక్కలంక కామరాజు వాసుదేవమూర్తిగా చక్కగా నటిస్తున్నాడనీ, జమున, అద్దాలా భేషుగ్గా నటిస్తున్నారనీ తెలుస్తోంది. రేలంగి సుబ్బిసెట్టిగా అవతరించబోతున్నాడు. రావూరి రచనలో తయారవుతూన్న "చింతామణి" ఎలా రూపొందుతుందో చూడాలిమరి. వీరి సుబ్బిసెట్టికి నాటకంలోని సుబ్బిసెట్టిలా కాకుండా భార్య వుంటుంది. ఇది "చింతామణే" కావాలని "సుబ్బిసెట్టి" కాకూడదనీ అంటూన్న వ్యక్తులకి భరణీ చింతామణి త్వరలోనే సమాధానంచెప్తుంది.

### " స్త్రీ "

శివకుమార్ పిక్చర్స్ ఆధ్వర్యంక్రింద నిర్మించబడబోతూన్న చిత్రానికి దర్శకుడుగా ఏ.యస్.రావు నియమించబడ్డాడు. వీరిచిత్రం పేరు " స్త్రీ " భారతీయ ' స్త్రీ ' ఔన్నత్యాన్ని, సహనాన్ని, త్యాగాన్ని, శాంతాన్ని, ప్రేమనీ - చాటే ఈ ఇతివృత్తం ఎ.యస్. రావు దర్శకత్వంలో త్వరలోనే సెట్స్‌కి పోబోతోంది. మద్దిపట్ల సూరి రచన, కొత్తముఖాన్ని పరిచయం చేయాలన్న సంకల్పం ఉందిట. వీరికి బి. ఎస్. రావు నిర్మాత.

### 'చరణదాసి'నిండా బడా ఆర్టిస్టులు

విశ్వకవి రవీంద్రనాథ టాగూర్ రచించిన "శక"చిత్రాన్ని "చరణదాసి"గా శంకరరెడ్డి నిర్మిస్తూన్న విషయం యిదివరకే వ్రాశాను. బ్రహ్మాండమయిన స్టార్ కేస్ట్‌తో నిర్మించబడబోతూన్నచిత్రం యిది. తాతినేని ప్రకాశరావు దర్శకత్వంలో ఈచిత్రం అక్టోబరులో అంటే విజయదశమికోజుల్లో విడుదల కాబోతుంది. నాగేశ్వరరావు, ఎన్. టి. రామారావు, రేలంగి, రమణారెడ్డి, కుటుంబరావు, బాపినీడు [ న్యూకైండు ], రంగారావు, గోవిందరాజుల, పొలదుసు, అంజలి, జానకి, సావిత్రి మొదలైన వాళ్ళున్నారు. జి. వరలక్ష్మికాని, కన్నాంబకాని ఉండవచ్చునికూడా తెలుస్తోంది. యింతమంది హీరోలు, హీరోయిన్లు, కమెడియన్స్‌తో తయారవుతూన్న ఈ చిత్రం బ్రహ్మంగారి కలంలోంచి "చరణదాసి"గా రూపొందుతూంది.

### వహీదా "తెలుగుచిత్రా"ల్లో కనిపించదా?

"వహీదా రహిమాన్" రోజులుమారాయి చిత్రంతో— అకస్మాత్తుగా తారాపధానికందుకుంది. ఈమె ఉచ్చారణలో సౌలభ్యంలేదని, ముఖంల్లో జప్‌లో అంతలావుండదనీ, బాగా నటించడంలేదనీ — ఈమెను గురించి చాలామంది అంటూవచ్చారు. నేషనల్ ఆర్ట్సు చిత్రంలో ఈమె సంభాషణల్ని మరొకరిచేత చెప్పించుదామని అనుకొంటున్నట్లుకూడా తెలుస్తోంది. కన్యాదానంలోని ఈమె నృత్యాలు అంత ప్రఖ్యాతికి రాలేకపోయాయనికూడా ప్రేక్షకులు వ్రాస్తున్నారు. ఏదిఎలావున్నా ఇకమీద ఈమె తెలుగు చలన చిత్ర రంగంలో బుకింగ్‌లకోసం అవస్థపడదలచుకోలేదట. గురుదత్ ఈమెను నాయికగా బుక్ చేసినప్పటినుంచీ - ఈమె హిందీ చలనచిత్రరంగంలోనే వుండిపోవడం మంచిదన్న అభిప్రాయానికి వచ్చిందట. కన్నుమూసి తెరిచేలోపల వహీదా రోజులు ఎలా మారిపోయేయో చూడండి. హిందీచిత్రరంగంలో ఈమె ఎంతటి నటి అవుతుందో కాలమే నిర్ణయించాలి. ఈమె నిర్ణయం మంచిదో చెడ్డదో ఇప్పుడెలా తేలుతుంది?

---

# శివారెడ్డి పద్యాలు

—%—

కూకటి

కాఫిఖర్చులిచ్చి, కార్లనసిటిచ్చి,
పండుకొనగ దిండు, పరుపునిచ్చి
కాన్తహృదమ మిచ్చి, కర్నూలుజూపించె,
మధురకవికి; యింతమాత్రమెవరు?

కర్నూలు

శుద్ధమొరటురెడ్లు, సొంపైనబజగొడ్లు,
కోట్లకొలదమెడ్లు, కొత్తరకపు
ఫాయిఖానదొడ్లు, పరవాలె కర్నూలు;
రాజధానిచూచి రాండిపొయ్యి.

---

**కావలి డి॥ మునసబ్ కోర్టులో**

కనిగిరి అసలు నె 232 of 1947.

E. P. No. 518 of 1954.

చేకూరి నారయ్య - వెలగపాడు మజరా. కమ్మవారిపాలెం - ఆత్మకూరు తాలూకా —డిక్రీదారుడువాది.

చేకూరి వెంగయ్య, సాకిన మెట్లావారిపాలెం, కనిగిరితాలూకా —ప్రతివాది.

యీ క్రింది పట్టి దాఖలా స్థిరాస్థిని 30-8-1955 తేదిన కావలి కోర్టు యెదుట వేలము వేయబడును.

— ఆస్థి పట్టి —

నెల్లూరు రిజిస్ట్రేషన్ యిలాకా వుదయగిరి తాలూకా యిసకదామెర్ల మజరా పొట్టిపల్లె గ్రామంలో ప్రతివాది తాలూకు నె 378 రు పట్టా మాగాణి సర్వే 307/బి.1 నెంబరు య 3-94 ట్లు. శిస్తు రూ. 23-6-0 లు గల భూమి. సర్కారుపాట రూ. 6000-0-0 లు.

—యం. వెంకటనారాయణయ్య—అడ్వకేటు

**నారసింహ లేహ్యం**




బంగారుతో చేరినది. మేహము, నిక్కాక, నిస్సత్తువ, శుక్లనష్టం, అతిమూత్రము హరించి బలము వీర్య వృద్ధిని కలిగించును. 20 కు॥ డబ్బీ రు. 3-4-0 లు, పోస్టేజి రు. 0-15-0 లు. మా క్యాటలాగుఉచితం.

పి. సి. ఏ. అండ్ కో.,
ఆయుర్వేద సమాజం - పెరిదేపి,
నెల్లూరుజిల్లా.

**పక్షవాతమునకు**

PARALYSIS CURE (REGD)

( Trade Mark No. 154754 )

మామందు అమోఘంగాపనిజేస్తుంది. ఆవ్యాధి నుండి మిమ్ములనిముక్తిచేస్తుంది. దిగులుపడవలదు. వాతం మందు రూ. 8-12-0 లు.

బొమ్మా జితేంద్ర
(బొమ్మా కేశవులు కుమారులు)
నెల్లూరు

---

**జమీన్‌రైతు చందా**

| | |
|---|---|
| సంవత్సరం చందా | 6-8-0 |
| అర్థ సంవత్సరం చందా | 3-8-0 |
| విడిప్రతి | 0-2-0 |

**నెల్లూరు డి॥ మునసబ్ కోర్టులో**
**S. C. No. 317 of 1955.**

కాకాటి గోవిందరామిరెడ్డి —వాది.
గొల్లపల్లి క్రిష్ణయ్య —ప్రతివాది.

యీ నెంబరు వాదికి ప్రతివాదివల్ల చేర వలసిన బాకీని రాబట్టుకొనుటకుగాను దావా తెచ్చినందుకు కోర్టువారు 22-8-1955 తేదీకి వాయిదా వేసినారు. గనుక ప్రతివాదికి యేమైన ఆక్షేపణలు యున్నయెడల ఆ రోజు పగలు 10 గంటలకు పై కోర్టువారి యెదుట హాజరై తెలుపుకోవలసినది.

—రామకేల రామారావు,
వాది అడ్వకేట్.

**గూడూరు డి॥ మునసబ్ కోర్టులో**
**O. S. 238 of 53. I. A. 121 of 55.**

పన్నూరు నమణారెడ్డి —వాది-(పిటిషనరు)
(1) కొనిదెన వెంకటసుబ్బయ్య (2) కొనిదెన రాఘవయ్య —ప్రతివాదులు-(రెస్పాండెంట్లు)

యీ నెంబరున వాది ప్రిలిమినరి డిక్రినిబట్టి ఫైనల్ డిక్రి ప్యాస్ చేయుమని యీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసినందున మీ యొక్క నోటీసుకుగాను 12-8-1955 తేదీకి వాయిదా వేయబడివున్నది. కాబట్టి సదరు వాయిదాకు మీకు యేమైన ఆక్షేపణ లున్నయెడల పగలు 10 గం॥కు పై కోర్టుకు హాజరు కావలయును.

—కాసరం రామారావు - అడ్వకేట్.

**కావలి డి॥ మునసబ్ కోర్టులో**
**వారంటు యిలాకా**
**O. S. 198 of 53. E. P. 50 of 55.**

(1) గంగినేని వెంకయ్య వాయుడు వగైరాలు } —వాదులు.
సింగారెడ్డి లక్ష్మీనర్సారెడ్డి —ప్రతివాది.

యీ నెంబరు డిక్రి బాకీకి యీ క్రింది షెడ్యూలు ఆస్తి పై కోర్టు ఆవరణములో 19-9-1955 తేది పగలు 11 గం॥ లగాయతు వేలము జరిగించబడును.

— ఆస్తి షెడ్యూలు —

నెల్లూరు డి॥ రి॥ యిలాకా కోవూరు సబ్ రిజిష్ట్రరులో చేరిన కోవూరు తాలూకా గంగవరం గ్రామంలో యీనాం టైటిల్ డీడ్డు నెం 1955 రు పట్టా దాఖలా మాగాణి రీ సర్వే నెం 33 రు యె 3-76 ట్లలో ప్రతివాదికి హక్కుగల యె 1-0 ట్లుకు హద్దులు:- [తూ] గంటూరు హనుమయ్యభూమి [ద] పంటకాల్వ [ప] మేడం ఆదినారాయణరెడ్డిభూమి [ఉ] డొంక. యీ హద్దులలోని యె 1-0 ట్లు. సర్కారుపాట రూ. 1500/- లు.

—వి. రామకృష్ణరాజు - వాదుల అడ్వకేట్




# 'నా చిన్నయాత్ర'

**... శ్రీ కొమండూరు పార్థసారధి అయ్యంగార్ ...**

హంపీయాత్రకై వెడలి, హోస్పేట రైలుస్టేషనులో దిగి, అక్కడ ఆ స్టేషన్ అధికారుల అనుమతితో విశ్రాంతికై, వెయిటింగ్ రూములో రాత్రి 10 గంటలకు ప్రవేశించి, పడుకొని, నేనుతప్పు మరెవ్వరు అనుమతిని పొందివచ్చేవారు లేక తెల్లవారువరకు తలుపులు లోపలికి వేసినారు, తీయుమని తలుపులు పసుల గొట్టేవారు, లోపల లైట్లు వేసుకొని అప్పుడు ప్రాతల ప్రాసెట్లు కనబడెడివారు, ఆ దీపాలు ఒకరు ఆర్పితే, మరొకరు వేసేవారు ఇట్లుగానై, నేను పడుకొన్న బెంచికిక్రింది భాగమునవలెనే ప్రతిపడక ఏర్పాటు క్రింది భాగములో మూరి, యిరుక్కున్నవారుగానై జనము ఏర్పడి ఎప్పటికైనను ప్లాట్‌ఫారము మీద బయటపండుకున్న దానితో సుఖము లేదని గ్రహించితిని-నిద్దుర లేదు. అంతలో టిక్కట్లు వుండేవారేనా అందరూ అని చూడవచ్చినాయన ఇద్దరిని టిక్కట్టులేనివారిని పట్టుకొని పోవడము చూచి, ఉదయమే బయలుదేరి నడుచుచు ఆ ఊరి బస్‌స్టాండువద్దకు చేరి, ఒక టాక్సీలో హంపీ చేరితిని.

హంపీలోని శిథిలమైన శిల్పకళా నైపుణ్యమును చూచితిని. బస్ దిగగానే, శ్రీవిరూపాక్షేశ్వర ఆలయము మహా వైశాల్యము కలిగిన దశలో వున్నది. అచ్చటి శిల్పకళ చాలవిలేవ మని ప్రకటన పలకలు గవర్నమెంటువారు వుంచియున్నారు.

ఆదేవాలయమంతా తిరిగిచూచితిని. ఇక్కడ మైలు, ఒకమైలు, 2మైళ్లు ఎక్కిపోవుచుండిన అక్కడ శిల్ప వైచిత్ర్యముతో దేవాలయము అగపడును. హంపీ శిథిలములను పూర్తిగా చూడవలయునన్న, అక్కడ కాపురముగా నుండి ఒక 15 రోజులైన తిరుగుచుండిన పోవు చూచేయుండును.

కాని ఒకటి మనసుకుతోచినది. "దేశ భాషలందు తెలుగులెస్స" అనియన్న శ్రీకృష్ణదేవరాయల నిర్మాణమైన హంపీ, రాయవేలూరుకోట ఈ రెండును ఒకటి మైసూరు కన్నడులకును, ఒకటి అరవవారికిని ధారాగళమై ఆంధ్రదేశమునకు సంబంధింపకుండునట్టి పంపకము జరుగుటయే ఆశ్చర్యమును కలిగించినది.

శిల్పకళా నైపుణ్యమున, హంపీలో కన బడువఱకు, రాయవేలూరు కోటలోని ఆ నైపుణ్య ప్రదర్శనమునకు వెనకటిదేకాని, ముందుదికాదు. వైశాల్యము ఎక్కువైన ఆనెగొందిలోని దేవాలయములుండి శిథిలత పొందుటయు, తుంగభద్ర స్నానమునకు ఆమోఘమైన

# హంపీ శిల్పం: కర్నూలు శ్రీరాముల విగ్రహం

దానిని, అందలి రాతి స్తంభములు చెక్కడము పనులు గమనించితిని. అచ్చటనే హంపీ బజారు దేవాలయమునకు ముందు భాగమున వున్నది. అచ్చట (అంతా రాతిమయమే) రాళ్ల స్తంభములతో, పై కప్పు రాతి పరుపులతో, క్రిందనుండి పై అంతస్తుగానేర్పడి ఆ దేవిధమైన పై కట్టడములలో సంసారములు పూర్వమునుండి ఉండినవారి వంశీయులు, ఇతరులు వుండియున్నారు. రెండుమూడు కాఫీ హోటళ్లున్నూ వున్నవి. శ్రీవిరూపాక్ష దేవాలయములోకి తుంగభద్రాతీర్థము కాలువగా వచ్చుచున్నారు. అది ఒక చిన్న మైదుకాల్వ, 3అడుగుల వెడల్పుగూడాలేదు, నిరుమూ కళ్ళములుగానే వుండినది.

బజారువీధినుంచి శ్రీ కోదండరామస్వామి దేవాలయమునకు దారిపట్టితిని. రాళ్ళమధ్య దారి ¼ ఫర్లాంగులుండును. అక్కడ ఆలయం వద్ద అడుగుననే తుంగభద్రా నది ప్రవహించుచు బహు రమ్యముగా మంచి విశాలమైన స్నానఘట్టముగా ఏర్పడి, హంపీఊరివారు కూడ వచ్చి స్నానమాచరించవలెగియున్నది. ఆ చోట స్నానము అందుకు తగినట్లు అచ్చటనే శ్రీ కోదండరామస్వామి ఆలయములో కొంకాయ కొట్టించి పూజ చేయించుటకు వసతి బాగావున్నది. తాంబూలము సామాన్యముగా లేదు. టెంకాయ మాత్రమే కొట్టుట ఆచారమైయున్నది. ఆ దేవాలయములో ఒక శ్రీవైష్ణవ పూజారి ఉండెదియున్నారు. మిగత అన్నిచోట్లను, శిథిలమైనవిగా, శిల్ప కళా సేవకై చూడతగినవేకాని, ఆరాధనలు లేవు. క్రింద శ్రీవిరూపాక్షదేవాలయములో పూజావిధానములు అన్నియు ఉండియున్నవి. శ్రీ కోదండరామస్వామి దేవాలయము వద్దనుంచి ఇంకను మైకిపోగా ఒక అరమైలు ఎక్కగా అక్కడ విఠల్ దేవాలయ నిర్మాణము బ్రహ్మాండమైనదై జరుగుచుండి పూర్తి కాకనేయుండి ఇప్పుడు పూర్తిగా శిథిలమైన అనుకూలము కలిగిన ఘట్టముగా నుండుటయు తప్ప, ఒకేరాతిలో చిత్రవిచిత్రములుగా చెక్కడము పని కలిగియున్నను, వేలూరులోని కోటలోని భాగములు, ఆ ప్రాకారముల పైనిగల చెక్కడములు, ఎంతెంతో ఉన్నతములై, ఒకేరాతిలో చెక్కబడి హంపీయందలి స్తంభములపై చెక్కడములు మున్నగునవి, వానికి క్రిందు తరగతి చెందినవై తోచినవి. అప్పుడే హంపీవారితో ముచ్చటించుటలో అక్కడనుండువారు నా అభిప్రాయమే నిజమని ఒప్పుకొనిరి.

**కర్నూలు**

హంపీనుండి కర్నూలువైపు మరలితిని. అచ్చట తుంగభద్రా తీరమున శ్రీ సాయిబాబా దేవాలయము ఒకటి విశాలముగా నిర్మితమై అందు పూజలు జరుగుచు, నేను అచ్చట నుండిన గురువారమునాడు రాత్రియంతయు భజనలు సాయిబాబాగారి ఆస్థాన ఉత్సవములు జరిగి చాలా బాగుండినది. కాని ఆ తుంగభద్రవద్ద దేవాలయము ప్రక్కనే దేవాలయములో చేరవల్సే జనము సకల కర్మలను చేయువారై చూపట్టుచున్నది. అచ్చట వచ్చిన వారి నివాసమునకు కొట్లు బాడుగకిచ్చు ఏర్పాట్లున్నవి కాని, అవటికెనరును పరిశుభ్రతను కోరువారు చేరుటలేదు. కొంతదూరము వెళ్లిన పై పాయలో స్నానము రమ్యముగా నున్నది. కాని వచ్చుటకు యీ పాయిఖానా దారియే. ఉదయమగునప్పటికే 5 గంటలకు పోలీసువారిని దేవాలయముచుట్టు కొద్ది రోజులుంచి, ఒక అరమైలులోపల మనుష్యులు న్యూసెన్సు చేయకుండ, స్నానమునకు మాత్రమే అవకాశమిచ్చి మరల్పు పనిని గవర్నమెంటు నుండ చేయుదురని, ఆ దేవాలయాధికారులు అట్లు ప్రయత్నింతురని కోరుచున్నారు—

**మా శ్రీరాముల శిలావిగ్రహము**

ఒక చోటులో శ్రీ పొట్టిశ్రీరాములుగారి మార్బల్ శిలావిగ్రహమున్నదనగా, నేనును, శ్రీ వాకాటి సంజీవిశెట్టిగారును పోయితిమి. నెల్లూరుకై ఉత్తరాంధ్రులకు గల ఆనాయ ప్రకటనముగా రాతోలు, ఒక జారుడ్గోవతి కట్టి, క్రింద పాదములను ముంచివేయుచు, పెద్దలాల్చి తొడిగి, పైఅంగవస్త్రము ఆ లాల్చిపై యిరుప్రక్కల కొసలు కనబడునట్లు కప్పి ఉంచియున్నారు. పొట్టి శ్రీరాములుగారికి యిట్టిప్రగల్భ వేషాట్టహాసము లెప్పుడును లేవే - అని చాల చింతించితిమి. మోకాలు క్రిందికి ఒక పిడిచుట్టు, 3 మూర తుండుగుడ్డ తప్ప ఆయనకేవేష మెక్కడమున్నది? పైన చెప్పినవేషములో, రెండు చేతులు ముందరికట్టి ఒక చేతిమీద ఒక చెయ్యి పెట్టుకున్నట్లు చూపించియున్నది. యిదొక చిత్రము. మనిషి పొడుగైనాడు - ముఖము, చూపు ఆయనవి కానేకావు - ఆంధ్రరాష్ట్ర నిర్మాణమును సాధించినది నెల్లూరుజిల్లావాడై, యెప్పుడూను పిడిచుట్టులో నుండినవారే. పిడిచుట్టే ఉండవలెను. ఈ వేషములో నుండువారుకాదు. పైగా, ఒకచోట నిలుచున్నట్లు నిర్మాణము కావలసినప్పుడు, ఏ చోటును ఒక నిమువమైనను టక్కి చేత పట్టి నూలుతీయుచు దప్ప నిలువలేదని శ్రీరాములును ఎరుగనివారెవరు? ఏల ఆ టక్కి చేతులలో ఉంచకూడదో - శిలావిగ్రహమునకై, వారి ఫోటో కావలెనని ఎవరైన కోరగా, వారు యీ మాదిరి సిటింగో, స్టాండింగో ఫోటో యిచ్చినారా ఏమి అని అనుకొనుటకా?

మిగత ఊరు, రాజధాని అయినప్పటికి మంచి రోడ్లు - క్రొత్త కట్టడములు అంతా బాగున్నది.

ఎ-క్యాంపు, బి-క్యాంపువాండ్లకు భోజన సౌకర్యములులేక అల్లాడుచున్నారు. బి-క్యాంపు వారును ఎ-క్యాంపుకు రావలెను. అక్కడ హోటలులో అన్నములో వచ్చిన పురుగులు - ఈగలులేని రోజు లేదట.

# పంచాంగం

**వృష్టి**

ఆగస్టు 6, 7, 8, 9 తేదీలలో జలచంద్ర కుజ, బుధ, గురు, ఏకనాడీ సంచారమువలన మేఘాడంబర వాతావరణ విచ్ఛిన్నతయున్నను సువృష్టియోగముకలదు.

**ఆశ్రేషకార్తె**

ఆగస్టు 3 తేదీ బుధవారం పగలు గం. 2-14 నిలకు ఆశ్రేషకార్తె.

**ఆగస్టు తిధులు**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 6 | శని | తదియ | రా | 12-36 | గం.ప. |
| 7 | ఆది | చవితి | రా | 12- 0 | ,, |
| 8 | సోమ | పంచమి | రా | 11- 7 | ,, |
| 9 | మంగళ | షష్టి | రా | 9-34 | ,, |
| 10 | బుధ | సప్తమి | రా | 7-38 | ,, |
| 11 | గురు | అష్టమి | సా | 5-22 | ,, |
| | | స్మార్త శ్రీకృష్ణ జన్మాష్టమి | | | |
| 12 | శుక్ర | నవమి | ప | 2-54 | ,, |
| | | వైష్ణ శ్రీకృష్ణజయంతి | | | |

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

**జమీన్‌రైతు చందా**

| | |
|---|---|
| సంవత్సరం చందా | 6-8-0 |
| అర్ధ సంవత్సరం చందా | 3-8-0 |
| విడిప్రతి | 0-2-0 |

# కమ్యూనిస్టు తిరుగుబాటుదార్ల బహిష్కరణలు, అరెస్టులు, ఉరితీతలు మతద్వేషాలను పురపిస్తున్నాయి!

(2 వ పేజీ తరువాయి)

దేశ ప్రజలపై పడకపోదు. దీని చిహ్నంగా యీ మధ్యన పూనా కమ్యూనిస్టు 'కమిటీ కార్యదర్శి, బొంబాయి రాష్ట్ర డిస్ట్రిక్ట్ పీపుల్సు అసోసియేషన్ అధ్యక్షులైన శ్రీ సి. వశేషు రాజీనామాయిస్తూ "రష్యన్ అంతర్జాతీయ విధానాల నిరతే ఇండియా కమ్యూనిస్టు పాలసీ కావడం దురదృష్టకరం. ఫలితం ప్రజావిప్లవపార్టీగా కాక, కమ్యూనిస్టుపార్టీ-రాజకీయ కుట్రదారుగా తయారైంది." అన్నారు. ఇట్టి అభిప్రాయాలు కలిగినవారు అన్ని రాష్ట్రాల్లోను బయటవచ్చేస్తున్నారు. ఈ పరిణామం వెనుకనున్న కమ్యూనిస్టు వుద్యమంలో చెలరేగిన అంతర్యుద్ధాన్ని పరిశీలిద్దాం.

## కమ్యూనిస్టు వుద్యమంలో అంతర్గత వైరుధ్యాలు

### యుగోస్లావియాలో ప్రారంభం

కొమిన్ ఫారంతో టిటో సంఘర్షణ 1946 నుండి ప్రారంభమైంది. ఈ విభిన్నాభిప్రాయాల ఫలితాలు 1948 జూన్ నాటికి యుగోస్లావియా కమ్యూనిస్టు పార్టీని కొమిన్ ఫారం నుండి బహిష్కరించడం వరకు వెళ్లింది. ప్రప్రథమంగా యీసంఘటన, మార్క్సిజంతో ప్రధానసూత్రాల సమన్వయంలోవున్న సాధకబాధకాలు, నేటికమ్యూనిస్టు విధానాలను, దీనికివున్న వైరుధ్యాలపై, తీవ్రమైన వివాదంగా పరిణమించింది.

1949 నాటికి అనేక దేశాలలో పరస్పర విభేదాలు, చర్చలు ప్రారంభమయ్యాయి. టూరిన్ (ఇటలీ) లో ఫ్రాంక్ పిట్ టెర్లాన్ జో, జరిమినల్ కోన్ కార్యకర్తల నాయకత్వాన "నేషనల్ కమ్యూనిస్టుపార్టీ" ఏర్పడింది. సెంట్రల్ ఇటలీలో బహిరంగంగానే, టిటోవర్గం టెర్నిలో దాని హెడ్ క్వార్టర్సు స్థాపించి, కమ్యూనార్డోమెల్లీ నాయకత్వాన పనిచేయసాగింది (1949 నవంబరు.)

### పోలెండ్‌లో

గతంలో బవేరియా కమ్యూనిస్టుఅధ్యక్షుడు ప్రముఖ జర్మనీనాయకుడైన జార్జిఫేవర్, పశ్చిమ జర్మనీ కమ్యూనిస్టుపార్టీ పత్రిక "ఫ్రీయిట్వోక్" సంపాదకుడు అయిన జోసఫ్ షాఫే జర్మన్‌పార్టీలో మార్క్సిస్టు సిద్ధాంతాలపై చర్చనుతెచ్చి, రష్యన్ పార్టీవిధానాలను యెదిరించారు. తత్ఫలితంగా వారిద్దరూ పార్టీనుండి గెంటివేయబడ్డారు. ఈ సంఘటన 1949 నాటిది. వీరిపై చార్జి అంతా మాస్కో లైనును గౌరవించలేదని (పోలెండు శాంతి పరిష్కారం పీస్‌లైను వరకూనని రష్యా వాదం), జాతీయవాద తప్పిదంచేశారని ప్రకటించారు. యిదేకాలంలో పోలెండులో టిటోవర్గచర్యల విచారణఅంటూ ఒకటి జరిగింది. పోలెండు ఉపప్రధాని వ్లాడిస్టావ్‌గోముల్కాను విచారణకు పెట్టారు.

### నార్వేలో

1949 అక్టోబరులో నార్వేపార్టీలో పెద్ద స్పర్థ చెలరేగింది. పార్టీ కార్యదర్శి జనరల్ పేడర్‌ఫ్యూర్‌బోటన్ - యింకో యేడుగురు ముఖ్యులను టిటో వాదులక్రింద లెక్కించి పార్టీనుండి గెంటివేశారు. యింకొంతకాలము తర్వాత సైనియం పార్టీనాయకుడు ఫర్ నాన్ డ్ జెమేసా (పార్లమెంటు సభ్యుడు)పై అవిశ్వాసం ప్రకటించారు. రష్యన్‌పార్టీ విధానాలను విమర్శించినందుకు పార్టీనుండి బహిష్కరణ జరిగింది. ఇది 1950 నాటి విషయం.

### ఇటలీపార్టీలో తిరుగుబాట్లు

1951 వచ్చేటప్పటికి యీ పరస్పరవైరుధ్యాలు తీవ్రరూపం దాల్చాయి. ఇటలీ పార్లమెంటు డెప్యూటీ లైక్ అల్ డొకుచీ, అల్డోమాగ్నానీల రాజీనామాతో యిదిప్రారంభమయింది. ఇద్దరినీ వుద్వాసం చేశారు. ముఖ్యంగా మగ్నానీ తీరనిపాపం చేశాడని ప్రకటించారు. అతను చేసినదంతా బహిరంగ సభలో చెప్పాడు. "కమ్యూనిస్టుల్లో విప్లవ ఆవేశం నశించిందా? పరదేశ ప్రభుత్వచర్యల వలన ఇటలీకి కమ్యూనిజాన్ని దిగుమతి చేసుకోవలసినగతి మనకు పట్టలా? రష్యాను నిజమైన మార్క్సిస్టులంగా గౌరవించి సానుభూతి చూపుతాము. కాని అన్ని దేశాలవలెనే అనేక జాతీయ సమస్యలున్నా, అవి ఒక దేశమన్న సంగతిమరచిపోలేము. అందువల్ల ఇటలీ ఏమూలనుండి ఎవ్వరి ద్వారా దాడి చేయబడినా ఇటలీ ప్రజలు తమ మాతృదేశ రక్షణకు సర్వస్వం ఒడ్డుతారు." అని అతడు ప్రకటించాడు.

కమ్యూనిస్టువుద్యమంలో ప్రస్ఫుటమౌతున్న తిరుగుబాటుస్వభావం, దానికున్న రాజకీయ ప్రాముఖ్యతను గ్రహించను, పై స్టేటుమెంటు కొంత సహాయపడుతుంది. అధికార రష్యన్ విధానంతో భేదించిన కమ్యూనిస్టులు టిటో మొదలు ఇటలీవరకూ మార్క్సిజమే తమ మార్గమని, రష్యాఅధికార పెనుగులాటలో కమ్యూనిజం కళంకమవుతుందని వారి అభిప్రాయం.

### పోటీ కమ్యూనిస్టుపార్టీలు

రష్యన్ నిపుణుల పేరుతో జాతీయ విధానాలలో ప్రవేశించి తమ దేశభవితవ్యమును, రష్యా జాతీయలాభాలకు అనుకూలంగా చేసుకున్న పద్ధతిని పై వారంతా యెదిరించారు. కార్మికవర్గ ఆశాజ్యోతిఅన్న ఆవేశం పురికొల్పి తమ దేశ కార్మికవర్గలాభాలను సంకుచితపరచే విధానాలను వారు తిరస్కరించారు. ఒక్కమాటలో చెప్పాలంటే వారు కమ్యూనిస్టు జాతీయ వాదులనవచ్చు.

యుగోస్లావియా తర్వాత ఇటలీపార్టీలో వచ్చిన స్పర్థకొమిన్‌ఫారం ఆధపత్యానికి పెద్ద దెబ్బతీసింది. కుచీ, మాగ్నానీలు జాతీయ ప్రాముఖ్యతగలిగిన నాయకులు. అందువలననే వారి బహిష్కరణ ఇటలీలో వేలకొలదిమంది పెద్దయెత్తున పార్టీని త్యజించను కారణమయింది. ఈ సంఘటనలు ప్రపంచ వ్యాపిత ప్రాముఖ్యమునకు కారణమై మొట్టమొదటిసారిగా టిటో వాద ప్రాధాన్యత—దీనికున్న అంతర్జాతీయ ప్రాముఖ్యం చర్చకొచ్చాయి.

### ఇటాలియన్ స్వతంత్ర వర్కర్స్ పార్టీ

ఇటలీలో కుచీ, మెగ్నానీల వివాదం చల్లారకముందే ఫ్రాన్సు, జర్మనీలలో భిన్నాభిప్రాయాలు వుత్పన్నమయ్యాయి. 1949 నుండి అనేక కారణాల పేరుతో బహిష్కరించబడిన జర్మన్ కమ్యూనిస్టులంతా 1951 మార్చిలో "ఇండిపెండెంటు వర్కర్సు పార్టీ" పేరుతో ఒక మహాసభను ఓరన్సు నగరంలో జరిపారు. ఇచ్చటనే 1921 లో ప్రసిద్ధ లూథర్ తన తిరుగుబాటును ప్రకటించింది.

1949 నుండి అనేక కారణాలవల్ల బహిష్కరింపబడిన జర్మన్ కమ్యూనిస్టులంతా 1951 మార్చిలో "ఇండిపెండెంటు వర్కర్సు పార్టీ" మహాసభను వోరమ్సు నగరంలో జరిపారు. గత ఆవేశపూరిత చరిత్రను స్మరణకు తెచ్చుకొని లూథర్ మాట్లాడిన పద్ధతిలోనే "నేనిచ్చటే నిలబడతాను. ఇంతకన్న వాకింకోకమార్గంలేదు" అని అన్నట్లు సభకు హాజరైన ప్రతినిధులలో ఒకరు "ఇది మామార్గం క్రెమ్లిన్‌తప్ప గత్యంతరం లేదనడం పొరపాటని మా అభిప్రాయం" అని ప్రకటించాడు. ఏబదివేలమంది పార్టీ సభ్యులకు ప్రాతినిధ్యం వహించిన 250 మంది ప్రతినిధులు యీ సభకు వచ్చారు. జార్జిఫేవర్ యీ పార్టీకి అధ్యక్షుడయ్యాడు. జోసఫ్ ష్రాఫ్ ప్రముఖ జర్మన్ మార్క్సిస్టువేత్తగా పేరుపొందిన వోల్ఫ్‌గాంగ్ లోయనార్డు యీ సభలో వుండిరి. దీని ఫలితంగా రిపబ్లిక్ ప్రభుత్వ శాఖలలోవుండిన యేడుగురు కమ్యూనిస్టు నాయకులను టిటో వాదులని తొలగించారు.

### ఫ్రెంచిపార్టీలో అంతర్యుద్ధం

ఇదేకాలంలో ఫ్రాన్సులో గల్లంతు రేగింది. సాంప్రదాయకంగా, కమ్యూనిస్టుకోటగా పరిగణించబడ్డ బొగ్గుగనుల ప్రాంతమైన వుత్తర ఫ్రాన్సులోనే యీగల్లంతు ప్రారంభమైనది. యీ వివాదం 1951 మార్చినాటికి చార్లెస్ మెయిన్ "స్వతంత్ర కమ్యూనిస్టుపార్టీ" కార్యక్రమాన్ని, గని కూలీల సమావేశపరచి ఎరుకపరచాడు. ఇదిజరుగుతున్నప్పుడే హేరన్ కమ్యూనిస్టు మేయర్, పెకస్, పై కార్యక్రమాన్ని బలపరుస్తూ ఒక ప్రకటన చేశాడు. "నిన్నటివరకూ శ్రామికవర్గ విముక్తి ఆయుధంగా అనుకొన్న ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ అతి నికృష్టంగా మాస్కోకు లొంగిపోయింది. మాస్కో దురహంకారమునకు తలవంచ తిరస్కరించే, నిజమైన మార్క్సు ఎంగిల్సు సిద్ధాంతములకొరకు పోరాడగలిగిన ఫ్రెంచి కమ్యూనిస్టువుద్యమాన్ని నిర్మించాలి" అని అతడు ఆ ప్రకటనలో అన్నాడు. థోరె (ఫ్రెంచి కమ్యూనిస్టు అగ్రగామి) నాయకత్వమున వుండిన కార్మికసంఘటనలోనే స్వతంత్ర కార్మిక పక్షాన్ని నిర్మించారు.

అధికారపక్షం బెదిరింపులు, హింసాచర్యలు ఎన్నివున్నా, నిత్యం యీ స్వతంత్ర వర్గం ఫ్రాన్సులో పెరుగుతూంది. 1951 మే 1 తేదీన అంతర్యుద్ధనాయకుడుగా పరిగణింపబడిన డేరియన్ లిట్లోర్ ఆఫీసుపైన అధికార కమ్యూనిస్టులు దాడిచేసి, ఆఫీసును ధ్వంసం చేశారు. దాడితర్వాత యీ స్వతంత్ర వుద్యమనాయకులైన మోర్తే మోల్లే, జాక్వస్ చాలింగాన్‌లను పట్టుకొని కొట్టారు. ఇలాంటి దున్నా, టిటోవర్గంగా భావించబడే వీరిపార్టీ రానున్న ఎన్నికలలో నిలబడటానికికూడా తీవ్ర ప్రయత్నాలలోవున్నది.

స్వీడన్ పార్టీలో టిటోవర్గం పుట్టుకొచ్చింది. ఆరోగ్యకారణాల పేరుతో పార్టీ కార్యదర్శి లిండరోత్ రాజీనామా యివ్వటం, అతడి స్థానాన్ని ఆక్రమించిన హేగ్‌బర్గ్ "మన పార్టీలో అధికంగా టిటోవర్గీయులు చేరబడ్డారు" అని ప్రకటించడంబట్టి స్వీడన్ కమ్యూనిస్టు రాజకీయాలు అర్థమవుతాయి.

### తిరుగుబాటుదార్లబహిష్కరణలు అరెస్టులు - ఉరితీతలు

కొమిన్ ఫారమ్ అధికార టిటోవ్యతిరేక ఆర్గ్లుడైన ఫిన్‌లాండు కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి జార్జిలినో (కమ్యూనిస్టు గవర్నమెంటులో ఒకప్పుడు మంత్రిగాకూడాను) ఎలక్షన్ విష్టునుంచి తొలగించారు. టిటోవాదిగా అతనిని రెండు అతనిపై చర్యతీసుకొన్నారు.

ఆస్ట్రియా కమ్యూనిస్టు పేపరు "ఒ గ్ అండ్ టీర్" ఏప్రెలులో వ్రాసిన ఒక వ్యాసంలో గ్రీక్, బ్రిక్‌సిరియా మొదలైన ప్రాంతములలో టిటో మూకా లేర్పడ్డందుకు టిటోను దుయ్యపట్టిరి. ఇదేకాలంలో స్విస్‌లో బహిరంగంగానే టిటోపార్టీని స్థాపించారు. వీటన్నింటికన్నా ముఖ్యమైన ఘట్టాలు కమ్యూనిస్టు పరిపాలనలో వున్న తూర్పు యూరోపు దేశములలో యీమధ్య జరిగినవి. జెకోస్లోవేకియా పార్టీ కార్యదర్శి - బల్గేరియన్ నాయకుల వురితీతలు, అన్నాపాకర్ వంటి ప్రసిద్ధ కమ్యూనిస్టునాయకురాలిఅరెస్టు, తూర్పు జర్మనీలో కార్మికవర్గంతిరుగుబాటు (1953 జూన్) నడిపినవారిలో ప్రముఖులు కమ్యూనిస్టులే కావడం, పెద్ద యెత్తున వుద్వాసనలేకుండా మూడువేలమందికిపైగా అరెస్టు చేయబడడం, బెరియాతోసహా యేడుగురు మంత్రులను కాల్చివేయడంవంటి సంఘటనల వెనుకవున్న రాజకీయాలు ఏమార్గం పట్టనున్నవనే విషయం అతి ముఖ్య సమస్యకానున్నది. —(సశేషం.)

సమస్త
నేత్ర శిరోరోగములకు
భృంగామలక తైలం
★
పక్షవాతము - రక్తవాతము
కీళ్లనొప్పులు మున్నగు
వాతవ్యాధులకు
క్షీరబల
★
రక్తపోటు - నిద్రాభంగం
శిరోభ్రమ - మనోదౌర్బల్యములకు
మహాత్రిఫలాది తైలం
★ ★ ★
డాక్టర్
సి. రామయ్యంగారు
కల్పాశ్రమము
నెల్లూరు.

ప్రభాతప్రెస్-నెల్లూరు
అట్టపెట్టెలు – రబ్బరు స్టాంపులు,
లితో ప్రింటింగ్ – కలర్ ప్రింటింగ్,
పుస్తకములు – పెండ్లిపత్రికలు
అన్నిరకాల అచ్చుపనులు

అందాన్ని — ఆనందాన్ని
రెంటినీ యివ్వగలదు

గుండాల వెంకటసుబ్బారెడ్డి & సన్సు
నగల వర్తకులు
చిన్నబజారు - నెల్లూరు.

శాసనసభలో నెల్లూరు సభ్యుల ప్రసంగాలు

# సూళ్లూరుపేటలో సిమెంటుఫ్యాక్టరీని నిర్మించాలి

## —శ్రీ యం. మునుస్వామి అభ్యర్థన

### శ్రీ మాదరపాక మునుస్వామి

పరిశ్రమల పద్దుపై గూడూరు (రిజర్వుడు) శాసనసభ్యులు శ్రీ మాదరపాక మునుస్వామిగారు మాట్లాడుతూ, నెల్లూరు జిల్లాలో సూళ్లూరుపేటవద్ద జిప్సం అనే లోహం విరివిగావుందని, అక్కడ (సూళ్లూరుపేటవద్ద) సిమెంటుఫ్యాక్టరీస్థాపిస్తే ఆ ప్రాంత ప్రజలకు పని పాటలు కల్పించవచ్చుననిరి. నాయుడుపేటవద్ద ముడి యినుముగూడవుందని, దాని, త్రవ్వేందుకు ప్రయత్నించాలని ప్రభుత్వాన్ని కోరారు.

• • •

### షేక్ మౌలాసాహెబ్

దేశ పారిశ్రామికాభివృద్ధికి కవసరమైన ముడి లోహాలను త్రవ్వించి, వాటిని విదేశాలకు ఎగుమతి చేయించకుండా వున్నందుకు ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ విధానం రాష్ట్రాభివృద్ధికి దోహదకారి కాదనికూడ చెప్పారు.

• • •

### శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి

విద్యుచ్ఛక్తిపద్దుపై మాట్లాడుతూ, నెల్లూరు థర్మల్‌స్టేషనును అభివృద్ధిచేసి 25 లక్షల యూనిట్ల విద్యుచ్ఛక్తి వుత్పత్తిచేయుటకు ప్రభుత్వం పూనుకోవాలని, వ్యవసాయానికి పరిశ్రమలకు విద్యుచ్ఛక్తిని విరివిగా తయారుచేయాలని ప్రభుత్వాన్ని శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు కోరారు. వ్యవసాయదారులకు సరఫరా చేసే విద్యుచ్ఛక్తిరేట్లు చాల యెక్కువగా వున్నాయని, వాటిని తగ్గించాలనికూడ ప్రభుత్వాన్ని కోరారు.

• • •

### శ్రీ యస్. చెంచురామానాయుడు

సివిల్ వర్క్సుపద్దుపై మాట్లాడుతూ క్షామ కాలంలో క్షామనివారణ కార్యాలక్రింద నిర్మించిన రోడ్లను జిల్లాబోర్డులు సరిగ్గా నిర్వహించడం లేదని, ఈ రోడ్ల నిర్వహణకుగాను జిల్లాబోర్డులకు ప్రభుత్వం చాలినంతగా గ్రాంటులను మంజూరుచేయాలని శ్రీ చెంచురామానాయుడుగారు ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

• • •

### శ్రీ దివి కొండయ్యచౌదరి

పోలీసుపద్దుపై మాట్లాడుతూ, పోలీసు శాఖలోనే లంచగొండితనంయెక్కువగావుందని. పోలీసుకానిస్టేబిల్సుకు తగిన గృహవసతి కలిగించాలని, వారి దినభత్యాలను పెంచాలని శ్రీ దివి కొండయ్యచౌదరిగారు కోరిరి. నేరాలను త్వరిగా కనిపెట్టుటకు సహాయకారిగా ప్రతి సర్కిల్ యిన్‌స్పెక్టరుకు ఒక జీపును సరఫరా చేయాలనికూడ కోరిరి.

---

# లఘు విమర్శలు

పాకిస్థాన్ తనరూపాయ విలువను తగ్గించుకోక తప్పలేదు. పూరంలేటిది ఒకదారైతే, పులిపైకెక్కినోకదారి యన్నట్లు, 1949 లో స్టెర్లింగు ప్రాంతంలోని దేశాలన్ని తమ ద్రవ్యమారకపు విలువను తగ్గించుకుంటే, పాకిస్థాన్ మాత్రం యథాతథంగా వుంచుకున్నది. దానివల్ల వ్యాపారం దెబ్బతిన్నది. ఆర్థికస్థితి సంక్షోభంగామారింది. దీనితో ఆరుసంవత్సరాల అనంతరం యీనాడు తనరూపాయను యిండియా రూపాయి విలువతో సమానంగా చేసింది. ఇదివరకు 100 పాకిస్థాన్ రూపాయలకు, 144 యిండియారూపాయలవిలువ వుండేది. పాకిస్థాన్ రూపాయవిలువ తగ్గడంవల్ల ఆదేశానికి లాభకరంగా, యిండియాకు నష్టకర్యంగా వుండగలదు.

• • •

మద్రాసురాష్ట్రంలో కౌలుదార్ల భూముల నుండి తొలగింపబడకుండుటకు, తొలగించినవారిని తిరుగా పునః ప్రతిష్ఠించుటకు అవకాశంకల్పిస్తూ బిల్లు తేబడుతుందని గవర్నరు శ్రీ శ్రీ ప్రకాశ సూచించారు. భూసంస్కరణలలో యిది తొలిమెట్టు. తంజావూరుజిల్లాలో కౌలుదార్లకు రాజాజీ రక్షణ కల్పించారు. తక్కిన జిల్లాలవారికి నాడూ రు యీనాడు రక్షణకల్పిస్తున్నారు. అభ్యుదయ మార్గాన ముందుకుగా ప్రయోగమిస్తున్న మద్రాసువలె, ఆంధ్రప్రభుత్వమూ ముందుకుసాగడం అవసరం.

• • •

ప్రజలతో సన్నిహితత్వం పెంపొందించుకొనుటకు భారత ప్రధాని శ్రీ నెహ్రూను రోజుకు కొన్ని గంటల సేద్యం చేయమంటారు వినోబాజీ? సామాన్యప్రజలతో కలసి మెలసి వుండడం, వున్నత పదవుల నధిష్ఠించిన వారికి అవసరమైనా, రోజుకు 18 గంటలు పనిచేసే పండిట్జీలాటివారికి అది సాధ్యం గాదు. ప్రజా హృదయముండడం ముఖ్యం గాని, కలసి కష్టించకపోయినా నష్టంలేదు.

• • •

ప్రజాస్వామ్యంలో జరిగే ఎన్నికలలో పార్టీ, ప్రణాళిక, ఆశయంలేని స్వతంత్ర అభ్యర్థులకు స్థానంలేదని, 1951 జనరల్ ఎన్నికల సమీక్ష చూస్తే బోధపడుతుంది. దేశంలోని 3862 శాసనసభ స్థానాలలో పోటీచేసిన 6520 స్వతంత్ర అభ్యర్థులలో, 4967 ధరావతులు కోల్పోయారంటే, యికముందైనా స్వతంత్రంగా నిలబడదలచుకున్నవారు పాఠం నేర్చుకోవలసివుంటుంది. జనసంఘంలో నూటికి 66 మంది, కమ్యూనిస్టులలో నూటికి 37 మంది, ప్రజాసోషలిస్టు పార్టీలో నూటికి 58 మంది, కాంగ్రెసులో నూటికి 0.26మంది గిపాజిట్లు కోల్పోయారు.

---

## మౌనస్వాములైన యిరువురు సభ్యులు

నెల్లూరుజిల్లానుండి ఎన్నికైన ఇద్దరు శాసనసభ్యులు పాదిలేటి వెంకటస్వామిరెడ్డి, దిరిశాల వెంకటరమణారెడ్డిగారలు ఈసారి శాసనసభ బడ్జెట్ సమావేశంలో పూర్తిగా మౌనంవహించారు. ఖమతం షణ్ముగం, చెంచురామానాయుడు గారలే మేలనిపించారు,

## జనవాణి

(4 పేజీ తరువ)

మాత్రమే శాస్త్రనిజ్ఞాన విషయములు అభిమాన పాఠ్య భాగములుగా యున్నవి. యిట్టి పరిస్థితులలో తగుమైన విద్యాశిక్షణ జరుగుటలేదు. అందులోను సైన్సువిషయములు చదువ యుద్దేశించు బాలికలకు తగు వసతులు లభింపవు. మన పట్టణమునందు మహిళాకళాశాలయేగాక మరొక బాలుర కళాశాలయు ఎంతయు అవసరము. రెండు కళాశాలలను స్థాపించుటకు, కట్టడములు, ధనము యెచ్చటనుండి తెచ్చుట యను సమస్య మనలను బాధింపనవసరంలేదు. కస్తూరిదేవి విద్యాలయమును కళాశాలగా మార్చుట ఆ పాఠశాల పోషకులకు అతిభారమైనపని కాదు. బాలురకు వి. ఆర్. యం. ఉన్నతపాఠశాల వారి సహకారముతో వారి కట్టడములను ఉపయోగించి మరియొక కళాశాల స్థాపించ వచ్చును. ఉన్నతపాఠశాలలు అవసరమైనచో పురపాలక సంఘము వారు ఆ కొరత తీర్చగలరు.

ఇటీవల తంజావూరిలోనేమి, తిరుపతిలోనేమి, దేవస్థానములయొక్క రాబడిని విద్యావ్యాప్తికి యుపయోగించియున్నారు. మన జిల్లాలో దేవాలయపు ధనము వేరువిధములుగా వినియోగింపబడుచున్నది. ఆ ధనము విద్యా సంస్థలు స్థాపించుటకు ఉపయోగింపవలయును. ధర్మకర్తలు దీనికి తగు కృషిచేసి దేవాలయపు బోర్డువారితో మార్గము లాలోచింపవలయును.

స్థాపింపబోవు స్త్రీల కళాశాలలో సాంఘికాలజీ, డొమస్టిక్ సైన్సు విషయములను ప్రవేశపెట్టవలయును. వెంకటేశ్వర విశ్వవిద్యాలయములో మొదటి మహిళా కళాశాల స్థాపించు భాగ్యము నెల్లూరువారిదేఆయివుండవలయుననుట ప్రాంతీయ పక్షపాతముకాదు. ఇక ఈ కాలేజీలలో అధ్యాపకులకై అధికముగా ధనము వెచ్చింపనవసరములేదు. రామకృష్ణమిషన్ (వివేకానంద కళాశాలవలె) లయోలా కాలేజి మిషన్ పద్ధతిననుసరించి అనుభవజ్ఞులు, సేవాసక్తులును అయిన ఆచార్యులనే నియమింపవచ్చును. గౌరవ వేతనములు పుచ్చుకొని కళాశాలలకు సేవచేయువారు మన జిల్లాలో లేకపోలేదు.

కేనికిని సంకల్పమే సాధనము. జిల్లా ప్రముఖులతో నిర్వాహక సంఘమును ఏర్పరచి 1956 జులైనాటికి కార్యమును నెరవేర్తురుగాకయని ప్రార్థించుచున్నాను.

మద్రాసు 14 పద్మావతి శ్రీరాం

## ఆంధ్రభావతరంగాలు

(మొదటిపేజీతరువ)

ఆరోగ్యమునకు సంబంధించిన అంచనాలు చాల స్వల్పం. పరిసర మద్రాసురాష్ట్రంతో పోల్చి చూచినప్పుడు, విద్య, వైద్యం విషయంలో మనం చాల హీనదశలో వున్నాం. ఈ పద్దులపై అంచనాలను పెంచడం అత్యంతావశ్యకం.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో వ్యవసాయ సంస్కరణలను తప్పక తీసుకవస్తామని ప్రభుత్వం హామీ యివ్వడం ముదావహమైనవిషయం. కాని యీసంస్కరణవలన వ్యవసాయోత్పత్తి దెబ్బతినకుండా మాత్రం ప్రభుత్వం శ్రద్ధవహించాలి. భూమిపై వత్తిడి తగ్గించాలన్నా, జీవనస్థాయిని అభివృద్ధి పరచాలన్నా, అందరికీ వుద్యోగవసతి కలిగించాలన్నా పరిశ్రమలను అభివృద్ధి చేయవలసియుంటుంది. ఆంధ్రలో ఇప్పుడు చెప్పుకోదగ్గ పరిశ్రమలు లేవు; మనది పారిశ్రామికంగా వెనుకబడిన రాష్ట్రం. భారతదేశంలోని జనాభాలో 18-వ వంతు జనాభా వున్నప్పటికి ఆంధ్రలో వున్న పరిశ్రమల పెట్టుబడి అంతాకలిపి దేశంలోని మొత్తం పారిశ్రామిక పెట్టుబడిలో నూరోవంతు కంటెకూడ తక్కువగా వుంది. ఆంధ్రరాష్ట్రంలోవున్న నిరుద్యోగం, దారిద్ర్యం తొలగాలంటే పారిశ్రామికాభివృద్ధి భారీగా జరగాల్సివుంది. రాష్ట్ర ప్రణాళికలో పరిశ్రమలకు ప్రత్యేకించిన 16 కోట్ల 34 లక్షలు చాల హీనమైనమొత్తం. దానిని మూడురెట్లయినా పెంచవలసివుంది. ప్రధానంగా, గూడూరులో మైకావినియోగానికి అనువుగా ఇన్సులేటర్సు వగయిరా వస్తువులను తయారుచేసే భారీ ఎలక్ట్రికల్ పరిశ్రమను ప్రభుత్వమే ప్రారంభించాలి. ఆంధ్రలో తగినంతగా పారిశ్రామికాభివృద్ధి జరగనిదే ప్రణాళికా లక్ష్యాలు నెరవేరజాలవు. కేంద్రప్రభుత్వంపైన, ప్లానింగు కమిషన్‌పైన ఆంధ్రమంత్రివర్గం వత్తిడి తీసుకవచ్చి, పారిశ్రామికాభివృద్ధికి సామాజకాభివృద్ధికి ఎక్కువ మొత్తాలను సేకరించగలరని ఆశిస్తున్నాం. ఆంధ్ర ప్రణాళికా మొత్తాన్ని కనీసం 300 కోట్ల కేరకైనా పెంచుటకు తీవ్రమైన కృషిచేయగలరనికూడ ఆశిస్తున్నాం. అప్పుడే రాష్ట్రాభివృద్ధికి గట్టి పునాదులేర్పడగలవు.

## మునిసిపల్ ఎన్నికలు

ప్రస్తుత పురపాలక సంఘాల జీవితాన్ని 1955 డిసెంబరు ఆఖరువరకూ పొడిగించడానికి రాష్ట్రప్రభుత్వం నిశ్చయించింది. అక్టోబరులో జరుగుతాయనుకుంటుండిన మునిసిపల్ ఎన్నికలు ప్రస్తుతం వాయిదా పడినట్లే. బహుశా డిసెంబరు ఆఖరులోగాని 1956 జనవరి ప్రారంభంలోగాని పురపాలక సంఘాల ఎన్నికలు జరుగవచ్చునని భావిస్తున్నారు.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Power Press, 170, Thipparajuvari St, Nellore.